
మంగళవారం 10 మార్చి 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## మహిళా ద్రోహి జగన్

- వైసీపీ హయాంలో మహిళలపై ఎన్నో దాష్టీకాలు
- జగన్‌పై మంత్రి సవిత ఫైర్

- వివరాలు 7 లో..





### పక్కాగా పాసుపుస్తకాలు

# భూములకు భద్రత

- క్యూఆర్ కోడ్.. రాజముద్రతో ఇస్తున్నాం
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్నాం
- సీమలో ప్రతి ఎకరాకు నీరు నా సంకల్పం
- గత పాలనలో మంత్రులే ముఠాలు కట్టి కబ్జాలు
- కల్తీ మద్యంతో దోచేసి ప్రాణాలు తీశారు
- దేవుడితో రాజకీయాలు చేస్తే ఉపేక్షించేది లేదు
- డోన్ సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

2



గత ప్రభుత్వంలో చేసిన దుర్మార్గాన్ని సరిదిద్దడానికి 20 నెలలు పట్టింది. రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని వారి ఆమోదంతో పక్కాగా పాసు పుస్తకాలు ఇస్తున్నాం. ఎవరు రికార్డు లు తారుమారు చేసినా తెలిసిపోయేలా వ్యవస్థను తెచ్చాం. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దుతున్నాం. నాడు మంత్రులే ముఠాలు కట్టి భూ కబ్జాలు చేశారు. ఇక నుంచి అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. సీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా సంకల్పం. కల్తీ నెయ్యి విషయంలోనూ దేవుడితో రాజకీయాలు చేస్తున్నారు. అటువంటి వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

### రైతుల భూముల జోలికొస్తే

# తాటతీస్తాం

బుగ్గన భూకబ్జాపై విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు



ఆ రైతు వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బాధితుడు..110 ఏళ్ల నుంచి తమ ఆధీనంలో ఉన్న భూమిని బుగ్గన కబ్జా చేశారని సీఎం చంద్రబాబు ముందు గోడు వెళ్లబోసుకున్నారు. ఇందుకు స్పందించిన సీఎం చంద్రబాబు ఆర్డీవోను పిలిపించి సమస్య పరి ష్కరించాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి న్యాయం చేయాలని ఆదేశించారు. భూ ఆక్రమణ వాస్తవమని తేలితే ఆక్రమణ దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

3

### షెల్ కంపెనీలతో

# మనీలాండరింగ్

- మద్యం కుంభకోణంలో విస్తుపోయే నిజాలు
- ప్రభుత్వ వ్యవస్థను మార్చి స్కామ్‌కు రాచమార్గం
- ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి దోపిడీకి స్కెచ్
- ఈడీ నివేదికలో బయటపడుతున్న బాగోతాలు


7



# దశాబ్దాల కల సాకారం

- ఎన్నికల హామీ నిలబెట్టుకున్న లోకేష్
- తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన
- రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం
- మంగళగిరి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- పెదవడ్లపూడిలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల ప్రారంభం

5



ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారం అయింది. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి లోకేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.





# కళలను రాజకీయం చేస్తారా?

- కళాకారుల మనోభావాలు దెబ్బతీశారు
- జగన్ భజన బృందం వ్యాఖ్యలు సరికాదు
- నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ధ్వజం

8

## పెద్దిరెడ్డి అనుచరులకు షాక్

- మదనపల్లి ఫైళ్ల దహనం కేసు
- బెయిల్‌కు సుప్రీంకోర్టు నిరాకరణ



- వివరాలు 8 లో..

చైతన్యరథం

## పక్కాగా పాసుపుస్తకాలతో

# రైతుల భూములకు భద్రత





- క్యూఆర్ కోడ్.. రాజముద్రతో ఇస్తున్నాం
- రికార్డులు ట్యాంపరింగ్ చేసినా
- బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో తెలిసిపోతుంది
- తహసీల్దారు, వీఆర్వోలూ తప్పించుకోలేరు
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్నాం
- అన్నదాతలకు ఆదాయం పెంచుతాం
- సీమలో ప్రతి ఎకరాకు నీరు నా సంకల్పం
- 2027 నాటికి భూవివాదాల పరిష్కారానికి చర్యలు
- అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్..జైలు
- గత పాలనలో మంత్రులే ముఠాలు కట్టి కబ్జాలు
- కల్తీ మద్యంతో దోచేసి ప్రాణాలు తీశారు
- తిరుమల పవిత్రతను దారుణంగా దెబ్బతీశారు
- ఏది మంచి.. ఏది చెడో ప్రజలు గమనించాలి
- అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- డోన్ సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- నంద్యాల జిల్లా కొత్త బురుజులో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణ

నంద్యాల(చైతన్యరథం): వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రం లోని భూ సమస్యలన్నీ పరిష్కరించేలా ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి భూ వివాదాలు లేకుండా చర్యలు తీసుకుని ట్యాంపర్ చేయడానికి ఆస్కారం లేని విధంగా రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని రైతు ల భూములకు భద్రత కల్పించడంతో పాటు వారి ఆదాయాలు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబురుజులో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమం త్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ శాఖను అస్తవ్యస్తం చేసింది. నాడు మంత్రులే భూ కబ్జాలకు పాల్పడ్డారు. డోన్ లో మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సాధారణ రైతు భూమిని తన అనుచరులకు కట్టబెట్టేశారు. గత ప్రభుత్వంలో 1.95 లక్షల ఎకరాలను 22ఏలో పెట్టారు. ప్రైవేట్ భూముల రికార్డులను తమ ఇష్టం వచ్చినట్టు మార్చేశారు. అడిగిన భూమి ఇవ్వకపోతే 22ఏలో పెట్టేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చి ప్రైవేట్ భూములపై అజమాయిషీని సొంత వాళ్లకు కట్టబెట్టాలని చూశారు. అప్పీల్ కు వెళ్లడానికి వీలు లేకుండా నిబంధనలు చేశారు. ఇదే జిల్లా పాణ్యం నియోజకవర్గంలో నాటి ప్రభుత్వం తప్పుల తడకగా జారీ చేసిన పట్టాదారు పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చాను. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూ రికార్డుల్లో తప్పులను సరిదిద్దుతున్నాం. వారసత్వంగా వచ్చిన భూములు, సొంత శ్రమతో కొనుగోలు చేసిన భూములకు చెందిన పుస్తకాలపై నాటి పాలకుల ఫోటోలు వేసుకున్నారు. ఫోటోల పిచ్చితో జీవితాలతో ఆడుకునే పరిస్థితికి వచ్చారు. సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు... రూ.750 కోట్లు ఫోటోలకు ఖర్చు చేశారు. ఎక్కడెళ్లినా భూ సమస్యలపై కట్టకట్టలు అర్జీలు వచ్చాయ ని సీఎం చెప్పారు.

### రెవెన్యూ వ్యవస్థను గాడిన పెట్టేందుకు 20 నెలలు పట్టింది

"వాళ్లు చేసిన ఒక దుర్మార్గాన్ని సరిదిద్దడానికి 20 నెలలు పట్టింది. రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని రైతుల ఆమోదంతో భూ వివరాలతో పుస్తకాలు ఇస్తున్నాం. భూ రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. ఎవరు రికార్డులు తారుమారు చేసినా తెలిసిపోతుంది. తహసీల్దారు, వీఆర్వోలు తప్పు చేసినా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా తెలిసిపోతుంది. మేం ఇచ్చిన పట్టాదార్ పుస్తకాలను ట్యాంపర్ చేయలేరు. వివాదాల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించే బాధ్యత నాది. రాష్ట్ర వ్యాప్తంగా 16,816 గ్రామాలు ఉన్నాయి. 6,860 గ్రామాల్లో సర్వే గత ప్రభుత్వంలో చేశారు. తప్పుల తడకతో 19.93 లక్షల పుస్తకాలు ఇచ్చారు. రికార్డులు తారుమారు చేసి ఇచ్చారు. అవన్నీ పక్కనపెట్టి మళ్లీ కొత్తగా రైతులకు పుస్తకాలు అందిస్తున్నాం. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దుతూ ప్రభుత్వమే ఉచితంగా పట్టాలు ఇస్తోంది. రిజిస్ట్రేషన్ విధానం కూడా సులభతరం చేస్తున్నామని చెప్పారు.

### భగీరథ స్ఫూర్తితో సీమలో ప్రతి ఎకరాకు నీరు

"సీమలో ముఠా నాయకులు ఉండేవారు. ఎన్నికల సమయం లో డబ్బుల కంటే బాంబులు అడిగే పరిస్థితి ఉండేది. ప్రజాస్వా మ్యంలో ఇలాంటి దౌర్భగ్యాలు ఉండకూడదని.. ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను తుదముట్టించాం. ముఠాలు వద్దు గ్రామాల్లో ప్రశాంతతే ముద్దు అని చెప్పి వైరం ఉన్న నేతలను కలిపాను. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నది నా సంకల్పం. మొదట హంద్రీ-నీవా ఆలోచన చేసింది ఎన్టీఆర్. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. వాటిని నేను పూర్తి చేస్తున్నాను. ఈ డోన్ నియోజకవర్గంలో హంద్రీ-నీవా ద్వారా 30 చెరువులకు నీరిచ్చాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. ఇక్కడి ఉత్పత్తుల ను ప్రపంచమంతా ఎగుమతి చేసే సౌకర్యాలు కల్పిస్తాం. అగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. మామిడికి తెగులు వస్తే పేపర్ కవర్ పెట్టే పద్ధతి తెచ్చాం. మామిడి పండ్లకు తొడిగే కవరుకు 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. దీంతో నాణ్యత పెరిగిం ది..లాభాలు వచ్చాయి. కవరు తొడిగిన పండ్లకు రూ.40 వేల దాకా ఆదాయం వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో మామిడికి ధర పెరిగి ఒక టన్నుకు రూ.1.70 లక్షల వరకూ ఆదాయం వస్తోంది. మామిడికి రేటు తగ్గితే కిలోకు రూ.4 సబ్సిడీ ఇచ్చాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. కేంద్రం రూ.30 వేల కోట్లు పూర్వోదయ పథకం కింద ఇస్తుందని తెలిపారు.

### విద్యుత్ ఛార్జీలు పెంచబోం

"సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ చేశాం. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది. నేను కష్టపడేది ప్రజల కోసమే. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. జనాభా పెరుగుదలపై దృష్టి పెట్టాం. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తెచ్చాం. పెద్ద కుటుంబమే మనకు రక్ష. పెద్ద కుటుంబా లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అధికంగా ఇస్తాం. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తు న్నాం. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రైతును రాజు చేస్తాం. టెక్నాలజీ సాయంతో అగ్రిటెక్ ద్వారా ముందు గానే తెగులు పసిగట్టి నివారణ సూచిస్తాం. ఆడబిడ్డలకు దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 23 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ 20 నెలల్లో 6.88 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేశాం. పంచాయతీరాజ్ శాఖ రోడ్ల విషయంలో ఉన్న సమస్యలనూ పరిష్కరిస్తాం. రూ.4 వేల కోట్లు పంచాయతీ రోడ్లకు కేటాయిస్తున్నామని వివరించా రు.

### సీమకూ పరిశ్రమలు వస్తున్నాయి

గత పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా ఏంటో ప్రజలు గ్రహించాలి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తు న్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతు న్నాం. భూగర్భ జలాల పెంపుపై దృష్టి పెడుతున్నాం. గత ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్ లో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాను.. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ఒక ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రా మికవేత్తలుగా తయారు చేశాం. ఈ ఏడాదికి ఇంకో 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయా రు చేస్తాం. స్వయం ఏపీ పేరుతో స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు బ్రాండ్ తీసు కొచ్చాం. సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులో వారికి చేయూత కోసం పీ4 అమలు చేస్తున్నాం. డోన్ నియోజకవర్గంలో అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేస్తాం. కొత్త బురుజులో సీసీ రోడ్లు వేసేందుకు నిధులు కేటాయించడంతో పాటు అర్హులకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

### పాపాలు చేశారు.. ప్రాణాలు తీశారు

"గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. మూడు పార్టీ లు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్న మా మాటను నమ్మి అధికారం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ సహా 8 మందిని గెలి పించారు. సీమలో 7 సీట్లు తప్ప అన్నింటా కూటమి అభ్యర్థుల ను గెలిపించారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలు, వివాదాలే. 30 వేల మంది కల్తీ మద్యం తాగి ప్రభుత్వంలో చనిపోయారు.

- (మిగతా వివరాలు 3లో)





చైతన్యరథం

# రైతుల భూములు ఆక్రమిస్తే తాటతీస్తాం

- తప్పులు చేసే వారికి శిక్షలు తప్పవు
- రైతు ఆవేదనకు స్పందించిన చంద్రబాబు
- బుగ్గన భూకబ్జాపై విచారణకు ఆర్డీవోకు ఆదేశాలు
- ప్రజల మధ్యనే ఇకపై సమస్యల పరిష్కారమని స్పష్టం



నంద్యాల(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజులో పర్యటించారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. ఈ క్రమంలో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన భూమిని ఆక్రమించారని సీఎం చంద్రబాబుకు ప్యాపిలీ మండలానికి చెందిన రైతు పొలెం రామచంద్ర ఫిర్యాదు చేశారు. 110 ఏళ్ల నుంచి తమ ఆధీనంలో ఉన్న భూమిని బుగ్గన తన అనుచరులకు కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ సహా చాలా మందికి ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. ఇందుకు స్పందించిన సీఎం చంద్రబాబు ఆర్డీవోను పిలిపించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య పరిష్కరించకుండా... బాధితుడికి న్యాయం చేయకుండా ఎందుకు తిప్పించుకుంటున్నారని ప్రశ్నించారు. బుగ్గన బాధితుడైన రామచంద్ర ఫిర్యాదును పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... న్యాయం చేయాలని ఆదేశించారు. భూ ఆక్రమణ వాస్తవమని తేలితే ఆక్రమణ దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓ రైతు భూమిని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన అనుచరుల పేరుతో మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కింద లక్షల ఎకరాల భూములను అధికారుల ప్రమేయం లేకుండానే ఇష్టారాజ్యంగా తారుమారు చేశారన్నారు. ఎన్నికల ముందు పాన్యంలో పాస్ బుక్‌ను చించేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తానని తాను హామీ ఇచ్చానని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశానని తెలిపారు. కాగా రామచంద్ర చేసిన ఫిర్యాదును అన్ని కోణాల్లో పరిశీలిస్తానని... ఏమైనా తేడా చేసినట్టు తేలితే ప్రమాదంలో పడతారంటూ ఆర్డీవోను హెచ్చరించారు. ఈ ఫిర్యాదును స్టడీ చేసి వెంటనే మంత్రికి నివేదిక ఇవ్వాలని వేదిక మీద నుంచే ఆదేశించా రు. రైతుల భూములను వేరే వాళ్లు ఆక్రమిస్తే చాలా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఇలాంటి ఆగడాలు అరికట్టాలనే ప్రత్యేక చట్టం తెచ్చామని.. పీడీ యాక్ట్ పెట్టి శాశ్వతంగా జైలులో ఉండేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఏ అధికారి తప్పు చేసినా గ్రామ పంచాయతీల్లోనే వారి గురించి మాట్లాడతానని స్పష్టం చేశారు. ప్రజల మధ్యనే ఇకపై సమస్యల పరిష్కరించే విధానాన్ని అవలంభిస్తామని స్పష్టం చేశారు. ఎంత పెద్ద వాళ్లయినా తప్పు చేస్తే ప్రజల ముందు నిలబెడతానని హెచ్చరించారు.

## పక్కాగా పాసుపుస్తకాలతో రైతుల భూములకు భద్రత




*2వ పేజీ తరువాయి*

ఎక్సైజ్ శాఖలో నెలకు రూ.100 కోట్లు అవినీతి చేశారు. పేదల ఆరోగ్యానికంటే వారికి డబ్బులే ముఖ్యం. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారని మండిపడ్డారు.

### తిరుమల లడ్డూపైనా రాజకీయం చేస్తున్నారు

తిరుమల లడ్డూలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. తిరు మల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం... వాటిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన రిపోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఉపేక్షించను.. ఎవరు చేసినా ఒప్పుకోను. తిరుమల లడ్డుపైనా రాజకీయం చేసి తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారు. నేను వెంకటేశ్వర స్వామి భక్తుడిని. 23 క్లైమోర్ మైన్లతో దాడి చేస్తే ఆ వెంకటేశ్వర స్వామే నన్ను రక్షించాడు. వివేకానందరెడ్డిని హత్య చేసి నా చేతిలోనే కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. నేరాలు ఘోరాలు చేశారు. జగన్ చేసిన అన్యాయాన్ని ఆయన సోదరి సునీత తెలుసుకున్నారు. వివేకా కుమార్తె న్యాయం కోసం నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతోంది. ప్రజలు ఏది మంచి ఏది చెడు అనేది ఆలోచించాలి. 2019లో వారిని గెలిపించడంతో రాష్ట్రంలో ఏం జరిగిందో మీరే చూశారు. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని అభిప్రాయపడ్డారు. ప్రజా వేదికకు చేరుకునే ముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యా వుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.










## ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన చంద్రబాబు

- డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీతో రోడ్ల మరమ్మతులు
- వివరించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- జూన్ నాటికి పూర్తిచేస్తామని వెల్లడి

నంద్యాల(చైతన్యరథం): జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కొత్తబురుజు గ్రామంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఆర్ అండ్ బీ శాఖ స్టాల్‌తో పాటు ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. నంద్యాల జిల్లాలో 100 శాతం మిషన్ పాత్ హోల్ ఫ్రీ రోడ్లను పూర్తి చేశామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. రోడ్ల అభివృద్ధిలో అధునాతన సాంకేతి కతను అందిపుచ్చుకోవాలన్న ముఖ్యమంత్రి సూచన మేరకు డెన్మార్క్‌కు చెందిన డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీతో రహదారులు మరమ్మతులు చేపడుతున్నట్లు వివ రించారు. ఈ సాంకేతికతతో రహదారుల నిర్మాణంతో.. రోడ్ల కాలపరిమితి 5 నుంచి 9 సంవత్సరాలు పెరుగుతుందని ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్ రెడ్డి వివరించారు. దాదాపు కి.మీకు రూ.4 లక్షలు అదనంగా ఖర్చవు తుందని.. ప్రాజెక్ట్‌కు మొత్తం 4% అదనంగా భారం పడుతుందని తెలిపారు. ఇప్పటికే నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం సంజామల – ముదిగేడు రోడ్డులో ప్రయోగాత్మకంగా డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీని వినియోగించినట్లు మంత్రి వివరించారు. బెంగుళూరు – అమరావతి నేషనల్ హైవేలో కూడా ఈ సాంకేతికతను వాడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పనులు చేపట్టి ఆగిపోయిన రహదా రుల మరమ్మతులను కూడా ఇటీవల మంజూరు చేసిన రూ. 500 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రహదారుల మరమ్మ తుల పనులు మే – జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు.

# దేవేంద్రపాడులో లోకేష్‌కు ఘనస్వాగతం

## గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ - పెనుమూలిలో గ్రంథాలయం ప్రారంభం



మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహా న్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా దేవేంద్రపాడు గ్రామానికి చేరుకున్న లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీ మధ్య ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో గుంటూ రు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు.

### పెనుమూలిలో గ్రంథాలయం ప్రారంభం

దుగ్గిరాల మండలం పెనుమూలిలో పునర్నిర్మించిన గ్రామీణ గ్రంథాలయ భవనాన్ని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రూ. 22లక్షల నిధులు వెచ్చించి లైబ్రరీ నూతన భవనాన్ని నిర్మిం చారు. ముందుగా పెనుమూలి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం లైబ్రరీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. లైబ్రరీని పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోను గుంట్ల కోటేశ్వర రావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసమనేని శ్రీఅనిత,పెనుమూలి గ్రామ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఖాశీం,గ్రామసర్పంచ్ కొరిటాల పద్మావతి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

















## నులకపేటలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

### రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం



మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ. 65 లక్షల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మించారు. ముందుగా నులకపేటకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.చంద్రకిరణ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పద్మ శాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూ రు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంక ట్రావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దాల కల సాకారం



- ఎన్నికల హామీ నిలబెట్టుకున్న లోకేష్
- తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన
- రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం

మంగళగిరి(చైతన్యరథం): తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారం అయింది. ఇచ్చిన మాటను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నెరవేర్చారు. తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి లోకేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తాడేపల్లిలో ప్రకాశం బ్యారేజీ దిగువన 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీల వరకు కృష్ణా నది కుడివైపు రూ. 294.20 కోట్లతో వరద రక్షణ గోడను నిర్మించ నున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లోకేష్ పెద్దపీట వేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్‌కు కేవలం ఏడాది కాలంలోనే రూ. 294.20 కోట్ల పరిపాలన అనుమతులు సాధించడమే కాకుండా టెండర్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. భవిష్యత్‌లో భారీ వరదలను దృష్టిలో పెట్టుకుని 15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా పటిష్టమైన డిజైన్‌తో రిటై నింగ్ వాల్‌ను నిర్మించనున్నారు. కేవలం సాధారణ గోడ కాకుండా భూమి లోపల 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, పైల్- రాఫ్ట్ సాంకేతికతతో భూకంపాలను, నీటి ఉధృతిని తట్టుకునేలా నిర్మించనున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయి తే సుందరయ్య నగర్, మహానాడు కాలనీ వంటి లోతట్టు ప్రాంతా ల్లో నివసించే దాదాపు 50 వేల మంది ప్రజలు వరద భయం నుంచి శాశ్వతంగా విముక్తి పొందుతారు. అమరావతి రాజధాని పరిధిలోని కీలక ప్రాంతాలకు, జాతీయ రహదారి-65కు రక్షణగా రిటైనింగ్ వాల్ నిలవనుంది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూ రు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్లభ నేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.







# మాట ఇచ్చారు.. నిలబెట్టుకున్నారు



- పెదవడ్లపూడిలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల
- రూ.14.88 కోట్ల వ్యయంతో ప్రాజెక్ట్ పూర్తి
- ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరి మండలం పెద్దవడ్ల పూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథ కాన్ని ప్రారంభించారు. ముందుగా పెదవడ్లపూడి గ్రామానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రూ. 14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటి పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 250 క్యూసెక్కుల నీటి విడుదల పరిమాణం కలిగిన ఈ పథకం ద్వారా మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని 25,344 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అంద నుంది. నీటిని ఎత్తిపోసేందుకు నాలుగు పంపులను అమర్చారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పూర్తిచేయించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి రూరల్ టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షు డు పడవల మహేష్, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.









# దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ ప్రారంభం





## భోజనం వడ్డించిన మంత్రి లోకేష్

## ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు

మంగళగిరి(చైతన్యరథం): దుగ్గిరాలలో అన్న క్యాంటీన్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రూ.61 లక్షల నిధులు వెచ్చించి అన్న క్యాంటీన్ నూతన భవనాన్ని నిర్మించారు. ముందుగా దుగ్గిరాల చేరుకున్న లోకేష్‌కు టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అక్షయపాత్ర సిబ్బందితో కలిసి సామాన్య ప్రజానీకానికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసమనేని శ్రీ అనిత పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు

అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం యాదవపాలెం కోదండ రామచంద్రస్వామి మందిరాన్ని లోకేష్ సందర్శించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతి నేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షు రాలు కేశంనేని శ్రీ అనిత పాల్గొన్నారు.











## వివాహ వేడుకల్లో లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మనవడి వివాహ వేడుకకు మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు రోహిత్‌బాబు, విజయలక్ష్మిలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగు పెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.















# మహిళా ద్రోహి జగన్

- వైసీపీ హయాంలో మహిళలపై ఎన్నో దాష్టీకాలు
- నిండు సభలో తల్లిలాంటి భువనేశ్వరిని దూషించారు
- తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తివి నువ్వు
- చంద్రబాబును విమర్శించే అర్హత నీకు లేదు
- జగన్‌పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్యరథం): 'కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు స్థానికంగా పరిశ్రమల ఏర్పాటుతో కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఆ తల్లుల కళ్లల్లో ఆనందం వ్యక్తమవుతోంది... మహిళలను సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. అయిదేళ్లలో జగన్ బస్సు ఛార్జీలు పెంచితే, మేం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి మహిళలకు అండగా నిలిచాం... సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి... ఆయన్ను విమర్శించే అర్హతే నీకు లేదు... నువ్వు మహిళా ద్రోహి' అని జగన్‌పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత విరుచుకుపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రంలో ఇతర మహిళలను ఉద్ధరిస్తారని ఎవరూ భావించట్లేదని ఆయన జగన్‌నుద్దేశించి విమర్శించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీర అంబేద్కర్, అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబేనని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నారని అన్నారు.

**తల్లిని, చెల్లిని గౌరవించని జగన్...**

సీఎం చంద్రబాబునుద్దేశించి జగన్ విమర్శించడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయంలాంటి శాసనసభలో తల్లిలాంటి భువనేశ్వరిని జగన్, ఆయన బ్యాచ్ అవమానించిందన్నారు. సొంత చెల్లికి, తల్లికి కూడా న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. బాబాయ్ కూతురైన మరో చెల్లి న్యాయం చేయాలని అడిగినా పట్టించుకోకుండా కోర్టుల చుట్టూ తిప్పుతున్న ప్రబుద్ధుడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి, పులివెందుల్లో మహిళలపై జరిగిన అత్యాచారాలను, దారుణాలను ప్రజలంతా చూశారన్నారు. రాజధాని అమరావతి ప్రాంత మహిళలపట్ల జగన్ ఏవిధంగా ప్రవర్తించాడో ఎవరూ మరిచిపోలేదన్నారు. ప్రశ్నించిన మహిళలపై కేసులు పెట్టి వేధించిన చరిత్ర ఆయనదన్నారు. ఆయన హయాంలో జరిగిన విధ్వంసం, ఘోరాలపై ఆనాడే గవర్నర్‌కు ఒక పుస్తక రూపంలో అందజేశామని గుర్తు చేశారు. ఐదేళ్లలో బస్సు చార్జీలు పెంచి ప్రజలపై జగన్ భారం పెంచితే, తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.

**రాయలసీమను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే**

ఐదేళ్ల పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్, ఆయన బ్యాచ్ కాలం గడిపిందని మంత్రి సవిత మండిపడ్డారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టారా... చెరువులను నీటితో నింపారా..? అని ప్రశ్నించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండడంతో ఉపాధి కోసం వలసలు పోకుండా, తమ కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకోవడ చూసి, రాయలసీమ ప్రాంత తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని, డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీని ప్రజలెప్పుడో డైవర్షన్ చేశారని, వారి మాటలను ఎవరూ పట్టించుకోవట్లేదన్నారు.

---

# షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్

- మద్యం కుంభకోణంలో విస్తుపోయే అంశాలు
- ప్రభుత్వ వ్యవస్థను మార్చి స్కామ్‌కు రాచమార్గం
- ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి దోపిడీకి

అమరావతి(చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో వెలుగులోకి వస్తున్న దేశాన్ని కలవరపెడుతోంది. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విడుదల చేసిన నివేదికలో బయట పడిన విషయాలు చూస్తే ఒక ప్రశ్న తప్పకుండా మనసులో మెద లుతుంది. ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి కల్తీ మద్యం సరఫరా చేసి వేల కోట్లు దోచారు. ఈడీ విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కొనుగోలు, సరఫరా వ్యవస్థను ఉపయోగించి భారీ కుంభకోణం నడిచింది. ఈ కేసులో భాగంగా ఈడీ ఇప్పటికే రూ. 441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. వాటిలో బ్యాంక్ బ్యాలెన్సులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు రూపంలో ఉన్నాయని నివేదిక చెబుతోంది.

**ప్రభుత్వ వ్యవస్థను మార్చి స్కామ్‌కు రాచమార్గం**

ఈడీ నివేదికలో మరో కీలక విషయం వెల్లడైంది. 2019కి ముందు ఆంధ్రప్రదేశ్‌లో మద్యం సరఫరా వ్యవస్థ పూర్తిగా ఆటోమేటెడ్..పారదర్శకంగా ఉండేది. సాఫ్ట్‌వేర్ ఆధారంగా కొనుగోలు, సరఫరా, అమ్మకాలు అన్నీ ట్రాక్ అయ్యేవి. కానీ 2019 ఎన్నికల తర్వాత ఈ వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి మాన్యువల్ సిస్టమ్ ప్రవేశపెట్టారు. దీంతో అధికారులకు అపారమైన స్వేచ్ఛా




అధికారాలు వచ్చాయి. ఇదే తర్వాత పెద్ద కుంభకోణానికి దారి తీసిందని ఈడీ చెబుతోంది.

**ఇష్టమైన బ్రాండ్లకు ప్రాధాన్యం**

మాన్యువల్ ఓఎఫ్ఎస్ వ్యవస్థను ఉపయోగించి పాత బ్రాండ్లను మార్కెట్ నుంచి తొలగించారు. ఫేవర్డ్ బ్రాండ్లకు ప్రాధాన్యం ఇచ్చారు. అంతేకాదు సిండికేట్ ప్రోత్సాహంతో "సిమిలర్ సౌండిం గ్ బ్రాండ్స్" అనే కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టారు. వాటి ధరలను కూడా ఉద్దేశపూర్వకంగా పెంచారు. దీంతో తయారీ సంస్థలకు భారీ లాభాలు వచ్చాయి?

**15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్స్**

ఈడీ విచారణలో మరెన్నో విషయాలు బయటపడ్డాయి. మరో షాకింగ్ విషయం ఏమిటంటే డిస్టిలరీలు ఓఎఫ్ఎస్ ఆర్డర్లు పొందాలంటే ప్రతి కేసుకు 15% నుంచి 20% వరకు కిక్‌బ్యాక్స్ ఇవ్వాల్సి వచ్చిందట. ఎవరైనా కిక్‌బ్యాక్ ఇవ్వడానికి నిరాకరిస్తే చెల్లింపులు నిలిపివేసేవారు.. సరఫరా ఆర్డర్లు తిరస్కరించేవారని ఈడీ నివేదిక చెబుతోంది.

**రూ.3,500 కోట్ల నష్టం**

ఈ మద్యం కుంభకోణం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుమారు రూ. 3,500 కోట్ల నష్టం జరిగిందని ఈడీ అంచనా వేసింది. ఇది ప్రజల డబ్బు. ప్రజల పన్నుల డబ్బు. వేల కోట్ల కిక్ బ్యాక్ ట్రయల్. దొంగలు దొరికారు. ఈడీ విచారణలో ఇప్పటివరకు బయటపడిన విషయం ఏమిటంటే రూ. 1,048.45 కోట్ల కిక్‌బ్యాక్ మనీ ట్రయల్ గుర్తించారు. ఈ డబ్బు నగదు, బంగారం, కంపెనీల రూపంలో సేకరించినట్లు ఈడీ చెబుతోంది.

**షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్**

ఈ డబ్బును దాచడానికి పలువురు షెల్ కంపెనీలను ఉపయోగించినట్లు కూడా ఈడీ గుర్తించింది. వాటిలో ఓల్విక, క్రిపటి, నైస్న మల్టీ వెంచర్స్, అరోయో, ఈజీలోడ్, డీ కార్ట్ వంటివి మరెన్నో ఉన్నాయి. ఈ కంపెనీల ద్వారా డబ్బును పలు లావా దేవీల ద్వారా మనీలాండరింగ్ చేశారు.

**ప్రజల ఆరోగ్యం జగన్‌కు పట్టదా?**

ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు విషాదం ఏమిటంటే.. ఈ కల్తీ మద్యం వల్ల సుమారు 30,000 మంది ప్రాణాలు కోల్పో యారని ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడించాయి.. అంతే కాదు 5 లక్షల మంది లివర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతు న్నారు. ఒక ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. కానీ ఇక్కడ మాత్రం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి దోచుకున్నారు. ప్రజలు ఒకటే అడుగుతున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే డబ్బు ముఖ్యమా? వేల కోట్ల మద్యం కుంభకోణం వెనుక ఉన్న వారినీ, ఈ వ్యవస్థను సృష్టించిన జగన్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

---

## శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి

# సమృద్ధిగా ఆవు నెయ్యి నిల్వలు

- ఎక్కడా ఎటువంటి కొరతా లేదు
- మూడంచెల కొనుగోలు విధానం
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు
- భక్తులకు టీటీడీ విజ్ఞప్తి

తిరుమల(చైతన్యరథం): శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి నిల్వలు టీటీడీ వద్ద సమృద్ధిగా ఉన్నాయని టీటీడీ స్పష్టం చేసింది. ఇటీవల కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో టీటీడీ వద్ద నెయ్యి నిల్వలు లేవని, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందని చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి సరఫరా మూడంచెల కొనుగోలు విధానం ద్వారా జరుగుతోంది. ఒకే సంస్థపై ఆధారపడకుండా మూడు వేర్వేరు సంస్థల ద్వారా నెయ్యి సరఫరా జరుగుతున్నందున ఎలాంటి అనుకోని పరిస్థి తులు తలెత్తినా సరఫరాలో అంతరాయం కలగకుండా టీటీడీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఇందాపూర్ డెయిరీ నుంచి తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ ఇటీవల కడప జిల్లా కొండాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైన విష యం నిజమే. అయితే ఒక సంస్థకు చెందిన ట్యాంకర్ ప్రమా దానికి గురైనంత మాత్రాన నెయ్యి సరఫరాకు ఎలాంటి అంత రాయం కలగలేదని స్పష్టం చేసింది. మిగిలిన రెండు సంస్థల నుంచి నెయ్యి సరఫరా యథావిధిగా కొనసాగుతోంది. ప్రస్తుతం భక్తులకు పంపిణీ చేయడానికి సుమారు 7 లక్షల లడ్డూ ప్రసా దాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. అందువల్ల లడ్డూ ప్రసాదా ల తయారీ మరియు పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని వెల్లడించింది.

అదేవిధంగా వేసవి కాలంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొంది. లడ్డూ తయారీకి సంబంధించిన పోటు విభాగంలో యంత్రాల నిర్వహణ, కన్వేయర్ బెల్ట్‌లు వంటి పరికరాల మరమ్మతులు సంబంధిత సంస్థల ద్వారా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. వాస్తవాలు ఇలా ఉండగా టీటీడీ వద్ద నెయ్యి నిల్వలు లేవని, శ్రీవారి కైంకర్యాలకు ..లడ్డూ ప్రసాదాల తయారీకి ఆటంకం కలుగుతోందని అసత్య ప్రచారం చేయడం బాధాకరం. ఇటువంటి తప్పుదోవ పట్టించే ప్రచారాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్నం దున ప్రజలు, భక్తులు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తోంది. శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లడ్డూ ప్రసాదాల తయారీ, పంపిణీ పూర్తిస్థాయిలో కొన సాగుతోందని మరోసారి స్పష్టం చేసింది.

# పాలకొల్లు అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తా

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- రూ.12 కోట్లతో నర్సాపురం ప్రధాన కాలువపై రెండు వరుసల వంతెన నిర్మాణానికి శంకుస్థాపన
- నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధికి ఆదర్శంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సోమవారం పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామ పరిధిలో నర్సాపురం కాలువపై రూ.12 కోట్లతో రెండు వరుసల వంతెన నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

### రూ.12 కోట్లతో అత్యాధునిక వంతెన

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. తనను వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పాలకొల్లు ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులను తీసుకొస్తున్నట్టు తెలిపారు. ఈ వంతెన నిర్మాణంతో పాలకొల్లు మున్సిపాలిటీకి, మండలానికి మెరుగైన కనెక్టివిటీ ఏర్పడటమే కాకుండా రెండు నియోజకవర్గాల ప్రజలకు ప్రధాన రహదారిగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. భవిష్యత్తులో మాస్టర్‌ప్లాన్ ప్రకారం పాలకొల్లుకు రింగ్ రోడ్డు నిర్మిస్తామని... ఈ వంతెన ద్వారా బ్రాడీపేట బైపాస్, కాలేజీ సెంటర్, చిత్రాలయం చెరువు మీదుగా రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.

### నీటిపారుదల రంగానికి పెద్దపీట

జలవనరుల మంత్రిగా తన శాఖ నుంచి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్టు నిమ్మల తెలిపారు. 'రూ.193 కోట్లతో గతంలో పనులు జరగ్గా ప్రస్తుతం రూ.287 కోట్ల వరకు పనులు జరుగుతున్నాయి. రైతుల కోసం 189 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్లు, కాలువల వెంబడి ఐదు కిలోమీటర్ల సీసీ వాల్స్ నిర్మించాం. నగరాజుపేటలో రూ.3 కోట్లతో సీసీ వాల్స్, జిల్లావ్యాప్తంగా 38 వంతెనలు, కల్వర్టులు, రూ.20 కోట్లతో 400 రేవులు వంటి అభివృద్ధి పనులు చేపట్టాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.55 కోట్లు, ఆర్అండ్‌బీ ద్వారా రూ.40కోట్లతో రహదారుల అభివృద్ధి జరుగుతోంది.

### వైసీపీ పాలనపై విమర్శలు

గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మంత్రి విమర్శించారు. రోడ్ల దుస్థితి వల్ల ప్రమాదాలు పెరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్లు కూడా వేయలేని దౌర్భాగ్య స్థితిలో గత ప్రభుత్వం వ్యవహరించిందని ఎద్దేవా చేశారు. కేవలం "బటన్ నొక్కడం" పేరుతో ప్రజలను భ్రమింపజేశారని, అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేశారని మండిపడ్డారు.

### రాష్ట్ర ప్రగతికి కూటమి పాలనే శరణ్యం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు కొనసాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందని మంత్రి రామానాయుడు అభిప్రాయపడ్డారు. అభివృద్ధిని చూసి ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, ఉన్న మట్ల కబరద్ది సర్పంచ్ రాపాక నగేష్‌కరుణాకర్, సర్పంచ్ కౌరు భారతి, తహసీల్దారు ఎడ్ల దుర్గకిషోర్, ఇరిగేషన్ డీఈ, ఎస్ఈ, ఏఈ, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు, జక్కంపూడి కుమార్, పె.చిట్టిబాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేని రోజారమణి, పెనుమత్స సాయిరాజు, నెక్కింటి ఆదినారాయణ, పెనుమత్స రాంభద్రరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, పీతల శ్రీనివాస్ మామిడిశెట్టి పెద్దిరాజు, పోతుల సూరిబాబు, మల్ల వెంకట మురళి, రాచమల్ల మీరయ్య, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, వాసా మహేష్, పొట్నూరి శ్రీనివాసు, రాయి ప్రసాద్, కర్నేని గౌరీనాయుడు, చిట్టూరి ఆంజనేయులు, పాముల రజినికుమార్, అందికోటి వీరభద్రం, కలిదిండి రామచంద్రరాజు, ధనాని సూర్యప్రకాష్, సబితి వెంకటరెడ్డి, పోతుల ఉమా శంకర్, అంబాటి శేషగిరి, దిండి లక్ష్మణరావు, రావాడ వెంకటేశ్వరరావు, యల్లమిల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ, పాలవలస తులసిరావు, తానేటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి అనుచరులకు షాక్

- మదనపల్లి ఫైళ్ల దహనం కేసు
- బెయిల్‌కు సుప్రీంకోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ: మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏతో పాటు ఆయన ప్రధాన అనుచరుడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వీరిద్దరికి బెయిల్ ఇచ్చే పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసు దర్యాప్తునకు తాము అడ్డు రాలేమంటూ జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 20 వేల ఎకరాలకుపైగా భూములకు సంబంధించిన దస్త్రాల దహనం చిన్న విషయమేమీ కాదని ఈ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. దీంతో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అలాగే ఈ ఘటన చోటు చేసుకున్న సమయంలో తాను దేశంలో లేనంటూ కోర్టు దృష్టికి ఒక నిందితుడు తీసుకెళ్లాడు. కుట్ర పన్నడానికి దేశంలోనే ఉండాల్సిన అవసరం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అదే విధంగా ఈ కేసులో ఇప్పటికే చాలా మంది నిందితులు బెయిల్‌పై బయటికి వచ్చారన్న నిందితుల వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. కింది కోర్టుకు వెళ్లి.. రెగ్యులర్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోవాలని నిందితులకు ధర్మాసనం సూచించింది. ఇంత పెద్ద వ్యవహారంలో ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆ క్రమంలో వీరు దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఈ కేసులో ఎ3, ఎ4 నిందితులుగా ఉన్న వంకిరెడ్డి మాధవరెడ్డి. బి.మునిరత్నం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. వీరిద్దరిలో ఒకరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మాజీ పీఏ కాగా..మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.




# కళలను రాజకీయం చేయడం దురదృష్టకరం

- కళాకారుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ భజన బృందం వ్యాఖ్యలు
- ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

మంగళగిరి (చైతన్యరథం): శాసనసభ వేదికగా నిర్వహించిన 'ఆటవిడుపు' కార్యక్రమంపై కొందరు వ్యక్తులు చేస్తున్న విమర్శలు అత్యంత దురదృష్టకరమని, కళాకారుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయని ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. కళామతల్లిని నమ్ముకుని బతికే బిడ్డలుగా ఆ వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో కళలు విలసిల్లుతాయో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మన పెద్దలు చెప్పారన్నారు. 'శ్రీకృష్ణదేవరాయలు, భోజరాజు వంటి మహానుభావులు కళలను పోషించి చరిత్రలో నిలిచిపోయారు. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి హేమాహేమీలు స్వయంగా కళాకారులు, కవిత్వ ప్రియులు. మరి అటువంటి కళలను 'పనికిమాలిన చర్య' అని విమర్శించడం మీ అజ్ఞానానికి నిదర్శనం కాదా? మొహానికి రంగు వేసుకుని నటించడం నేరమా? మాట్లాడటానికి కూడా మేకప్ వేసుకునే మీరు, కళాకారుల వేషధారణను హేళన చేయడం హాస్యాస్పదం. రంగు వేసుకోవడం అంటే అది కేవలం అలంకారం కాదు, అది ఒక సంస్కృతిని, ఒక భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం. కళ ఏ ఒక్కరి సొత్తూ కాదు. రాజ్యాంగంలో ఎక్కడైనా నాయకులు కళా ప్రదర్శన చేయకూడదని ఉందా? ప్రజల కోసం నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. వారు తమ ఒత్తిడిని పక్కన పెట్టి ఒక సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొంటే... దానిపై విషం చిమ్మడం మీ సంకుచిత మనస్తత్వాన్ని సూచిస్తోంది. మాట్లాడటానికి ఏ అంశం లేకనే ఇలాంటి సున్నితమైన విషయాలపై బురదజల్లుతున్నారు' అన్నారు. 'ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూడండి. ఒకటో తారీకున పెన్షన్‌దారుల ఇంటికి వెళ్లి అడగండి.. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలను అడగండి.. 'తల్లికి వందనం' పొందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను అడగండి.. అప్పుడు తెలుస్తుంది ఈ ప్రభుత్వం ఏం చేసిందో.. కళ అనేది దైవదత్తం.. అది భగవంతుడు ఇచ్చిన ప్రసాదం. అది ప్రతి ఒక్కరికీ అబ్బదు. అటువంటి పవిత్రమైన కళను, కళాకారులను అడ్డంపెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న కొందరు వ్యక్తుల తీరును చూస్తుంటే అసహ్యం వేస్తోంది. నిన్నటివరకు ఒక మాట, నేడు మరో మాట మాట్లాడుతూ ఊసరవెల్లిలా రంగులు మార్చే మీరా కళల గురించి మాట్లాడేది? ప్రపంచమే ఒక నాటక రంగం అని షేక్స్పియర్ చెప్పారు. మనందరం పాత్రధారులమే. విశ్వవిఖ్యాత



నట సార్వభౌమ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో, ప్రజా ప్రతినిధులు కళా ప్రదర్శన చేస్తే తప్పేమిటి? సత్యహరిశ్చంద్ర నాటకం చూసే కదా మహాత్మా గాంధీ 'అబద్ధం ఆడకూడదు' అని నిర్ణయించుకున్నారు. గాంధీజీ నాటకం చూడటం కూడా తప్పేనా? కళా ప్రదర్శన చూసి మురిసిపోవటం, నవ్వటం దుర్మార్గమా? నవ్వడానికి శవాలు కావాలా మీకు? మనుషులన్నాక ఎమోషన్స్ ఉండవా? ముఖ్యమంత్రి, మంత్రులు మనసు విప్పి నవ్వితే మీకు ఎందుకంత కడుపుమంట? కరోనా కష్టకాలంలో కళాకారులు కన్నీళ్లతో అర్థించినా ఆనాడు పట్టించుకోని పాలకుల గురించి మీరు ఎందుకు మాట్లాడలేదు? చంద్రబాబునాయుడు వచ్చాక, గత ప్రభుత్వం పెట్టిన 10కోట్ల రూపాయల బకాయిలను తీర్చి కళాకారుల కడుపు నింపారు. ఆ విషయం మీకు తెలుసా? సాంస్కృతిక శాఖలోకి వెళ్లి లెక్కలు చూసుకోండి. లబ్ధిదారులను అడగండి నిజం తెలుస్తుంది.' అన్నారు.

'పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్‌కల్యాణ్ పల్లెటూర్లలో వేస్తున్న రోడ్ల గురించి అడగండి. గత ప్రభుత్వంలో గుంతల రోడ్ల మీద మీ నోరెందుకు లేవలేదు? ఒకటో తారీకున పెన్షన్ ఇంటికి వస్తుంటే, బస్సుల్లో ఆడబిడ్డలు ఉచితంగా వెళ్తుంటే.. ఆ సంతోషం మీకు కనిపించడం లేదా? న్యాయశాస్త్రం చదివానని చెప్పుకునే జడ శ్రావణ్‌కుమార్ ఇలా ప్రతి మూడు నెలలకొకసారి పార్టీలు మారుస్తూ 'చింతామణి' వేషాలు వేయడం సంస్కారమా? మీ మాటలకు విలువ పోయింది. నిన్న రాజు అన్న నోటితోనే ఇవాళ ఛీ అనడం మీ వ్యక్తిత్వానికే మచ్చ' అని విమర్శించారు. 'కళాకారులు మౌనంగా రోదిస్తారు. కానీ ఆ మౌన రోదన, ఆ ఉసురు మీకు పవర్ ఫుల్‌గా తగులుతుంది. ఇప్పటికైనా మీ మైండ్ సెట్ మార్చుకోండి. కళాకారులను, కళారూపాలను అవమానించడం ఆపండి. లేదంటే ఆ నటరాజు శాపం మిమ్మల్ని వెంటాడుతుంది. వీలైతే క్షమాపణ చెప్పండి, లేకపోయినా కళాకారులమైన మేము మిమ్మల్ని క్షమించేస్తాం.. ఎందుకంటే మాది సున్నితమైన మనసు' అన్నారు.

రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్న నాయకులపై, వారి సంస్కారవంతమైన కార్యక్రమాలపై విమర్శలు మానుకోవాలని హితవు పలుకుతున్నాం. కళాకారుడు సున్నిత మనస్కుడు, కానీ తన వృత్తిని, గౌరవాన్ని కించపరిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

చైతన్యరథం

# వైసీపీ నేతల అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- వైసీపీ సర్పంచ్ అడ్డంకులతో నిలిచిన పక్కా ఇంటి నిర్మాణం.. న్యాయం చేయాలని వినతి
- రీ-సర్వేలో రికార్డుల తారుమారు... ఆక్రమణదారుల దౌర్జన్యం
- అర్జీలు స్వీకరించిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు.

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలుకు చెందిన ప్రవీణ్‌కుమార్ అర్జీ ఇదీ... 'మా గ్రామ పంచాయతీలో జరిగిన భారీ అవినీతిపై సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకుండా వైసీపీ నేతలకు మద్దతు పలుకుతున్నారు. పంచాయతీ నిధుల్లో సుమారు రూ.1.21 కోట్ల మేర అవినీతి, అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై సర్పంచ్, కార్యదర్శిలకు నోటీసులు కూడా ఇచ్చారు. కానీ అప్పటి నుంచీ అధికారులు విచారణలో ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. సర్పంచ్ భర్త వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావడంతో అధికారులు ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. గతంలో ఆయన అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ కార్యకర్తలు 43 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధించారు. సర్పంచ్ పదవీకాలం ముగిసేవరకు విచారణను సాగదీసి కేసును నీరుగార్చాలని డీపీవో, డీఎల్పీవో స్థాయి అధికారులు ప్రయత్నిస్తున్నారు. కావున పదవీకాలం ముగియకముందే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని అభ్యర్థించాడు.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం వేములదీవి గ్రామానికి చెందిన పద్మావతి గ్రీవెన్స్‌లో ఇచ్చిన అర్జీలో విషయాలు.. 'మా గ్రామంలోని సర్వే నెం.827/7లో మా కుటుంబ పెద్దలు కొపనాతి వెంకటరత్నం, సీతారామస్వామి, నర్సింహస్వామి గతంలో తుఫాను బిల్డింగ్ కట్టుకోవడానికి 15 సెంట్ల భూమిని అప్పటి కలెక్టర్ సమక్షంలో ఉచితంగా ఇచ్చారు. మిగిలిన 0.20 సెంట్ల స్థలంలో మా కుటుంబాలు నివసిస్తూ ఉండేవి. అందులో ఉన్న నాలుగు కొబ్బరి చెట్ల ఫలసాయాన్ని ఇప్పటికీ మేమే అనుభవిస్తున్నాము. మా సొంత స్థలమైన 20 సెంట్లను కూడా అధికారులు పొరపాటున తుఫాను బిల్డింగ్‌తో కలిపి సర్వే నెం. 22/ఎ నిషేధిత జాబితాలో పెట్టారు. ఇదే అదునుగా చూసుకుని వైసీపీకి చెందిన సర్పంచ్ తిరుమాని శ్రీను, పంచాయతీ సెక్రటరీ కలిసి మా ప్రమేయం లేకుండా మా సంతకాలు లేకుండా ఆ స్థలం పంచాయతీకి చెందినదని అక్రమంగా తీర్మానం చేశారు. పాత పాకను తీసివేసి పక్కా ఇల్లు నిర్మించుకోవాలని ప్రయత్నిస్తే, సర్పంచ్ అడ్డుపడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు'. కావున తమరు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దళాయిపేటకు చెందిన శ్రీనివాసరావు ఏమన్నాడంటే... 'మా గ్రామం రెవెన్యూ పరిధిలోని ఖాతా నెం.186, సర్వే నెం.117లో ఉన్న 0.47 సెంట్ల భూమికి అన్ని చట్టబద్ధమైన ఆధారాలు 1-బి, పాస్ పుస్తకం, ఈసీ ఉన్నప్పటికీ రీ-సర్వేలో కావాలనే మంతిని సింహచలమమ్మ పేరును తప్పుగా నమోదు చేశారు. గత నాలుగేళ్లుగా పెంచుకుంటున్న ఆయిల్‌పామ్ మొక్కలను దుండగులు నరికివేసి ఆర్థికంగా దెబ్బతీశారు. ఇదే కాకుండా సర్వే నెం.19-1లో కూడా చెట్లను నరికివేసి అక్రమంగా పిల్లర్లు వేసి ఆక్రమణకు పాల్పడుతున్నారు. ఈ విషయమై తహసీల్దారుకు ఫిర్యాదు చేస్తే పోలీసులకు చెప్పమంటున్నారు. పోలీసుల వద్దకు వెళ్లే తహసీల్దారు ఆదేశించాలి తప్ప తామేమీ చేయలేమని చెప్తూ ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయట్లేదు. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి మా పేరును, ఖాతా నెంబరును వారి పత్రాల్లోకి ఎలా చేర్చారని అడిగితే రెవెన్యూ అధికారులు సమాధానం దాటవేస్తున్నారు.' తమరు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

వైఎస్సార్ కడప జిల్లా ఇందిరాపురానికి చెందిన సుందరమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.... 'మా గ్రామంలో సుమారు 30 సంవత్సరాల క్రితం అప్పటి తహసీల్దారు నాకు 3 సెంట్ల స్థలాన్ని మంజూరు చేశారు. అయితే దాన్ని చంద్రకళ, కేశవులు అనే వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాలతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. సదరు 3 సెంట్ల స్థలంలో కొంత భాగం ఇల్లు, మరికొంత ఖాళీ స్థలం ఉన్నట్టు తేలింది. అయితే నా భర్త ఏసురత్నంకు అసలు సంబంధమే లేని 'నారాయణమ్మ' అనే మహిళ పేరును అడ్డం పెట్టుకుని నా ఇంటి స్థలాన్ని దౌర్జన్యంగా లాక్కున్నారు. నన్ను ఇంటి నుంచి బయటకు గెంటివేసి ఆస్తిని అక్రమంగా లాక్కున్నారు.' అమాత్యులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరింది.

ఎన్టీఆర్ జిల్లా కొండూరుకు చెందిన సత్యరాజు గ్రీవెన్స్‌లో ఇలా విన్నవించాడు... 'మా గ్రామంలో సర్వే నెం.493-1దీలో ఉన్న సుమారు 2.50 సెంట్ల ప్రభుత్వ భూమి గతంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం మా తాత భీమాల కోటయ్య పేరు మీద ఉండేది. అయితే నా తండ్రి/చిన్నాన్న అయిన భీమాల భూషణం వద్ద నుంచి బోద్దు ప్రకాశరావు అనే వ్యక్తి ఆ భూమిని కౌలుకు తీసుకున్నాడు. కౌలుకు తీసుకున్న ప్రకాశరావు, రెవెన్యూ రికార్డులలో అధికారులను మోసం చేసి నా తాత కోటయ్య పేరును తొలగించి తన పేరు నమోదు చేయించుకున్నాడు. ఆ తర్వాత కాలంలో సదరు భూమిని ప్రకాశరావు కుమారుడు, కుమార్తె పేర్ల మీదకు మార్పిడి చేయించారు. కేవలం కౌలుకు తీసుకుని నమ్మించి భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నాడు.' ఈ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తిరుపతి జిల్లా శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎస్.మురుగ నాయక్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 'మా గ్రామంలోని సర్వే నెం.387లో 2008లో వేసిన 'వెంకటరాజానగర్' లే- అవుట్‌లో ప్లాట్ నెం.74ను (53 అంకణాలు) 2014లో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. ఇప్పటికీ ఈ భూమిపై ఈసీ 10/1 రికార్డులు నా పేరిటే ఉన్నాయి. 2019లో అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్న ఆధ్వర్యంలో అధికారులు డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. 50:50 పద్ధతిలో భూమిని తీసుకునేందుకు బాధితుల నుంచి అఫిడవిట్లు కూడా తీసుకున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో సీరియల్ నెం.86లో నా పేరు స్పష్టంగా నమోదై ఉంది. పాత జీవో (173) ప్రకారం పట్టాలు పంపిణీ చేయాలని నిర్ణయించినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అసలైన హక్కుదారులను కాదని వారి స్థానంలో అర్హత లేని వ్యక్తులకు ప్లాట్లు కేటాయిస్తున్నారు. తక్షణం చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరానికి చెందిన నూకరాజు ఇచ్చిన అర్జీలోని అంశాలు... 'దశాబ్దాల క్రితం సాధువుగా భిక్షాటన చేస్తూ గెడ్డపాలెం గ్రామానికి వచ్చిన కావూరు సుబ్బరాజు ఇక్కడే స్థిరపడ్డాడు. తిమ్మాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.207లోని వివిధ సబ్ డివిజన్లలో (పాత సర్వే నెం.207-1, 207-3, 207-5) మొత్తం 3.4450 ఎకరాల భూమి ఆయన పేరున ఉంది. స్థానిక శివాలయం అభివృద్ధి కోసమే ఆయన గతంలో ఈ భూములను సాగులోకి తీసుకున్నాడు. రెవెన్యూ రికార్డుల్లోనూ ఆయన పేరే నమోదై ఉంది. గెడ్డపాలెం సాధువుగా పిలవబడే సుబ్బరాజు అవివాహితుడు. ఆయనకు కుటుంబ సభ్యులు, వారసులు ఎవరూ లేరు. గత ఏడాది ఆయన మృతి చెందడంతో ఆ భూములు ఇప్పుడు వారసులు లేని ఆస్తులుగా మిగిలి పోయాయి. వాటిని ప్రభుత్వం తక్షణం ఆధీనంలోకి తీసుకోని సుబ్బరాజు ఆశయం మేరకు 3.44 ఎకరాల భూమిని స్థానిక శివాలయానికే కేటాయించి దేవాలయ అభివృద్ధికి ధార్మిక కార్యక్రమాలకు సహకరించాలి' అని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణ సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థించారు.

---

# మహతిలో 'మహిళా' మణిహారం

- అట్టహాసంగా మహిళా దినోత్సవ వేడుకలు
- అలరించిన టీటీడీ ఉద్యోగుల ప్రదర్శనలు



తిరుపతి (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళా శక్తిని, భారతీయ సంస్కృతిని చాటిచెప్పేలా ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

## పది రాష్ట్రాల సంస్కృతుల కలయిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలతో పాటు మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్ వంటి దాదాపు పది రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ నృత్యాలను టీటీడీ మహిళా ఉద్యోగులు అద్భుతంగా ప్రదర్శించారు.

ఆయా రాష్ట్రాల కళా వైభవాన్ని కళ్లకు కట్టినట్టు చూపిన తీరు సభికులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం ప్రదర్శించిన భక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధుర మధుర మీనాక్షి అమ్మవారి వైభవాన్ని చాటే నృత్యం భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. గోదాదేవి కల్యాణ ఘట్టాన్ని నృత్య రూపకంలో ప్రదర్శించి న తీరు మహిళా ప్రేక్షకులను విశేషంగా అలరించింది. టీటీడీ మహిళా ఉద్యోగులు నిర్వహించిన సంప్రదాయ వస్త్రధారణ ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా వివిధ రాష్ట్రాల వస్త్రశైలిని ప్రదర్శిస్తూ వారు చేసిన ర్యాంప్ వాక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అప్పులు జగన్ చేసినవే

# ‘కాగ్’ నివేదిక బట్టబయలు

### ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

మంగళగిరి (చైతన్యరథం): ‘రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయం--అప్పులపై స్పష్టమైన వివరాలు తెలియజేసే ముఖ్యమైన పత్రం కాగ్ నివేదిక. రాష్ట్రానికి ఎంత ఆదాయం వస్తోంది, ఎంత ఖర్చు అవుతోంది, ఎంత అప్పు తీసుకుంటున్నారు వంటి విషయాలన్నీ ఆ నివేదికలో స్పష్టంగా ఉంటాయి. దానిని పూర్తిగా అర్థం చేసుకోవాలంటే చదవాలి. ఆర్థిక వ్యవహారాలపై కనీస అవగాహన ఉండాలి. కానీ వైసీపీ నేతలు ఆ నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే విమర్శలు చేయడం ఆశ్చర్యకరం’ అన్నారు ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్. మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, అప్పులను కళ్ళకు కట్టినట్లు చూపించేది కాగ్ నివేదిక. అసెంబ్లీలో శుక్రవారం ఈ నివేదిక ప్రవేశపెట్టినప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరూ లేరు. కనీసం కౌన్సిల్‌లో ఉన్న వారికైనా దీనిపై అవగాహన ఉందో లేదో తెలియదు. పాపం, అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో ఉన్న బొత్స సత్యనారాయణని తీసుకొచ్చి ఈ నివేదికపై మాట్లాడించడం వైసీపీ దివాళాకోరుతనానికి నిదర్శనం’ అని విమర్శించారు.

‘గతంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న బొత్సకు ఫైనాన్స్ గురించి ఏనాడైనా అవగాహన ఉందా? ఆయనతో అరిపించి చివరకు ఆయన్ను బద్నాం చేయడం దారుణం. జగన్‌మోహన్ రెడ్డి చాలా అలవోకగా అబద్ధాలు చెబుతున్నారు. 2024-25లో తామే ఎక్కువ అప్పులు చేశామని టీడీపీ మీద నెట్టేయాలని చూస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ఏం చెబుతోంది? 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు ఉన్న లెక్కల్లో.. జూన్ 12న అధికారంలో చేపట్టే సమయానికి ముందున్నది వైసీపీ ప్రభుత్వమే. అంటే ఆ రెండు నెలల 12 రోజుల పాపం మీదే. కేవలం ఆ రెండు నెలల్లోనే మీరు రూ.27,205 కోట్ల అప్పులు చేశారు. మొత్తం మీద ఆ ఏడాదిలో జరిగిన అప్పు 81,071 కోట్లు అని కాగ్ స్పష్టం చేసింది. దాంట్లో మా ప్రభుత్వం 9 నెలల్లో చేసిన అప్పు 53వేల కోట్లు మాత్రమే. జగన్ దిగిపోయేటప్పుడు సుమారు 4,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీ పెట్టారు. వెండర్లకు, టీచర్స్ డీఏలకు ఇలా మొత్తం 1.35 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు మా మీద మోపి వెళ్లారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో మేము చేసింది కేవలం 53వేల కోట్లు మాత్రమే. ఇది కూడా మీరు చేసిన బాకీలు తీర్చడానికే సరిపోతోంది.’ అన్నారు.

‘ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో స్పష్టంగా చెప్పారు... రిపోర్టులో తప్పు ఉంటే చెప్పండి, సరిదిద్దుకుంటా మని. కానీ సమాధానం చెప్పడం చేతకాక, వాకౌట్ చేస్తున్నామని పారిపోతున్నారు. రాసి ఇచ్చే వాళ్ళైనా కనీసం అవగాహనతో రాసి ఇవ్వండి. ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా మీరు చేసిన అప్పులన మా ఖాతాలో వేస్తామంటే ప్రజలు నమ్ముతారా? ఈ రోజుల్లో నెట్‌లో కాగ్ రిపోర్ట్ ఎవరైనా చూడగలరు. మీ అబద్ధాలు ఇక సాగవ’న్నారు.

‘కాగ్ రిపోర్టును పట్టుకుని సాక్షి పేపర్లో 81వేల కోట్ల అప్పు అని ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారు. సాక్షి ఎడిటర్లకు, మేనేజ్‌మెంట్‌కు అసలు బుర్ర ఉందా? ఫైనాన్స్ వార్తలు రాసేటప్పుడు కనీసం అవగాహన ఉండక్కర్లేదా? 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాగ్ చెప్పిన 81వేల కోట్ల అప్పులో.. మీరు అధికారంలో ఉన్న ఆ రెండు నెలల పాపం కూడా ఉందని ఎందుకు దాస్తున్నారు? ఏప్రిల్, మే నెలల్లో అంటే ఎన్నికల ముందు, ఆ తర్వాత కూడా అప్పు చేసిన ఘనాపాటీ జగన్ మోహన్ రెడ్డి. ఏప్రిల్‌లో 11,400 కోట్లు, మే నెలలో 15,708 కోట్లు.. వెరసి కేవలం ఆ రెండు నెలల్లోనే 27,205 కోట్ల అప్పు చేసి వెళ్లారు. అంటే ఏడాది అప్పులో 33.5 శాతం మీరు చేస్తే.. మిగిలిన 66 శాతం మేము చేశాం. మేము చేసిన అప్పు కూడా మీరు పెట్టిన బాకీలు తీర్చడానికే సరిపోయింది. మీరు దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్ మీద మోపిన అప్పు అక్షరాలా 9,74,556 కోట్లు. ఇది మేము చెబుతున్న మాట కాదు. ఆర్బీఐ, ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవం. ఆర్బీఐ ద్వారా చేసిన అప్పు 4.38 లక్షల కోట్లు, కార్పొరేషన్ల ద్వారా 2.48 లక్షల కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ 80 వేలకోట్లు, సివిల్ సప్లైస్, పవర్ డిస్కామ్స్ 70వేల కోట్లు, కాంట్రాక్టర్లు, స్కీమ్‌ల బాకీలు 1.13 లక్షల కోట్లు, ఉద్యోగుల బాకీలు 21,980 కోట్లు. ఇంత దారుణంగా రాష్ట్రాన్ని అప్పులపాల్జేసి ఏమీ ఎరగనట్టు అబద్ధాలు చెప్తారా? జగన్... మీరు చేసిన 33వేల కోట్ల అప్పులకు వాయిదాలు కడుతున్నది మేమే. ఈ తొమ్మిది నెలల్లో కార్పొరేషన్ అప్పులతో కలిపి



రూ.71,880 కోట్లు అప్పులు తీర్చాం. మీరు పెట్టిన లక్షా 35వేల కోట్ల వెండర్స్ బాకీల్లో ఇప్పటిదాకా 25 వేల కోట్లు చెల్లించాం. మొత్తంగా ఇప్పటిదాకా 70వేల కోట్ల పాత అప్పులు తీర్చిన ఘనత మా ప్రభుత్వానిది’ అన్నారు.

‘బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి.. మీకు ఆ దువ్వూరి కృష్ణ అనే ఆయన ఏదో రాసిస్తాడు. మీరు దానిని చదివేస్తారు. ఆయనకైనా చెప్పండి అబద్ధాలు రాయడం ఆపమని. కాగ్ రిపోర్టు ఏడాది మొత్తానికి ఉంటుంది.. ఆ ఏడాదిలో మీరు కూడా ఉన్నారని మర్చిపోకండి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. మీ సాక్షి అబద్ధాలను ఎవరూ నమ్మరు. 2023-24లో మాకు 34 వేల కోట్లు వచ్చాయి, ఇప్పుడు 20వేల కోట్లు మాత్రమే వచ్చాయని వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. మీకు ఆ ఏడాది ఎందుకు ఎక్కువ నిధులు వచ్చాయో తెలుసా? 2014 విభజన నాటి రెవెన్యూ రాబడి కింద రావలసిన 13వేల కోట్లను కేంద్రం అప్పుడు విడుదల చేసింది. ఆ మొత్తాన్ని కూడా మీ ఖాతాలో వేసుకుని ఇప్పుడు నిధులు తగ్గాయని ఏడవడం మీ అవివేకానికి నిదర్శనం. జగన్.. మీరు చేసిన పాపాలను కడగడానికే మా సమయం సరిపోతోంది. మొదటి ఏడాదే మీరు చేసిన అప్పుల్లో 20వేల కోట్లు తీర్చాం. రెండో ఏడాది ఏకంగా 32వేల కోట్లు అప్పులు కట్టాం. మా జీవితమంతా మీరు చేసిన బాకీలు తీర్చడానికే సరిపోయేలా ఉంది. రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలి, ఎగుమతులు పెంచాలని మేము చూస్తుంటే.. మీరు మాత్రం మంగళవారం అప్పు రాకపోతే రాష్ట్రం కూలిపోతుంది అనే దౌర్భాగ్య స్థితిలో రాష్ట్రాన్ని ఉంచారు’ అన్నారు.

‘కాగ్ రిపోర్టులో పోలవరం గురించి కూడా స్పష్టంగా ఉంది. 2014-19 మధ్య మేము పోలవరాన్ని 72శాతం పూర్తి చేస్తే ఐదేళ్లలో మీరు చేసింది కేవలం 3శాతమే. రివర్స్ టెండరింగ్ పేరుతో 15 నెలలు పనులు ఆపి డయాఫ్రంవాల్ దెబ్బతినడానికి కారణమయ్యారు. ఒకే కాంట్రాక్టర్‌కు నిబంధనలకు విరుద్ధంగా పనులు కట్టబెట్టి, వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారు. భూసేకరణకు ఒక్క రూపాయీ ఇవ్వలేదు. పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించలేదు. కానీ ఈ రోజు మళ్లీ పోలవరం గురించి మాట్లాడతారా? కాగ్ అంటే భారతదేశానికి ఆడిటర్. వాళ్లు ఇచ్చిన అంకెలను మీకు అనుకూలంగా సాక్షి పేపర్లో మార్చి రాస్తారా? మూలధన వ్యయం తగ్గిందని అబద్ధాలు చెప్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో మీరు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? ఆ మూడు నెలలు తీసేస్తే మేము చేసిన ఖర్చు ఎంతో తెలుస్తుంది. ఈ ఏడాది 40,636 కోట్లు, రెండో ఏడాది 25వేల కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు పెడుతున్నాం. జగన్.. మీరు చేసిన అప్పులకు మేము ప్రతిరోజూ అక్షరాలా 100కోట్ల రూపాయల వడ్డీ కడుతున్నాం. నెలకు దాదాపు 3వేల కోట్లు కేవలం మీ వడ్డీలకే పోతున్నాయి. ఇప్పటివరకు మేము 70వేల కోట్ల రూపాయల పాత బాకీలు తీర్చాం. మీరు చేసిన అప్పులు తీర్చడానికే మా జీవితం సరిపోతోంది. ఈ నిజాలను సాక్షి పేపరులో ఎందుకు రాయరు?

‘కాగ్ రిపోర్టును వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేయాలని చూడకండి. మీరు డయాఫ్రంవాల్‌ను నాశనం చేస్తే మేము 990 కోట్లతో నూతన నిర్మాణాన్ని ఈ నెలలోనే పూర్తి చేయబోతున్నాం. నిర్వాసితుల కోసం ఇప్పటికే రూ.2,100 కోట్లు ఖర్చు పెట్టాం. 2026 మార్చి 30 నాటికి భూసేకరణ పూర్తి చేస్తాం.

ఈ ఏడాది డిసెంబరు నాటికి పోలవరం ద్వారా ఉత్తరాంధ్రకు 20 టీఎంసీల సాగునీరు, కృష్ణా-గోదావరి డెల్టాలోని 23లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. పోలవరం కట్టింది టీడీపీ ప్రభుత్వం.. అందులో మీ పాత్ర ‘సున్నా’. అమరావతిని మీరు అధికారంలోకి రాగానే శ్మశానంలా మార్చారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా రాజధానిని నాశనం చేశారు. ఇప్పుడు మేము వచ్చి కేంద్ర ప్రభుత్వం, వరల్డ్ బ్యాంక్, హడ్కో, జర్మన్ బ్యాంక్ సహకారంతో అమరావతిని నిర్మిస్తుంటే.. దానిపై కూడా తప్పుడు రాతలు రాస్తారా? అమరావతి అప్పులు కట్టేది సీఆర్డీఏ. దానికి, కార్పొరేషన్ అప్పులకు సంబంధం ఏంటో కనీస జ్ఞానం లేదా? ఏ ప్రభుత్వమైనా ప్రజలు కట్టే పన్నులను తిరిగి అభివృద్ధికి ఖర్చు పెట్టాలి. కానీ జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారు. ప్రతి మంగళవారం అప్పు తెచ్చే పరిస్థితిని మేము మార్చాం. రాష్ట్ర ఆదాయం పెంచి, ప్రాజెక్టులు పూర్తి చేయడమే మా లక్ష్యం’ అన్నారు.

# కడపలో వైసీపీకి భారీ షాక్!

- టీడీపీలోకి వెల్లువలా చేరికలు
- పసుపు కండువా కప్పుకున్న మాజీ కార్పొరేటర్ ఓర్సు బాల కొండయ్య
- ఆయనతో పాటు టీడీపీలో 300 కుటుంబాలు చేరిక
- పసుపు కండువాలు కప్పి ఆహ్వానించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప (చైతన్యరథం): కడప నగర రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కడప నగర అభివృద్ధి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై నమ్మకంతో వైసీపీని వీడి టీడీపీ బాట పడుతున్నారు. 2వ డివిజన్, చల్లామరెడ్డిపల్లికి చెందిన వైసీపీ మాజీ కార్పొరేటర్ ఓర్సు బాలకొండయ్య ఆధ్వర్యంలో ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. బాలకొండయ్యతోపాటు సుమారు 300 కుటుంబాలు వైసీపీని వీడి పసుపు జెండా పట్టారు. ఈభారీ వలస నగర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది.

**సాదరంగా ఆహ్వానించిన నేతలు**


టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డిప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డిప్పగారి మాధవిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారందరికీ వారు స్వయంగా పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**అభివృద్ధి కేవలం టీడీపీతోనే సాధ్యం: నేతల ధీమా**

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కడప నగర సమగ్ర అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. నగరంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఈ భారీ చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, నగర అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ కార్పొరేటర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంపై ఈడీ విచారణ

విజయవాడ(చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. సుమారు 2 గంటల పాటు జరిగిన విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా... ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.4 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు దర్యాప్తు సంస్థ అంచనా వేసింది. అప్పట్లో మద్యం విధానాన్ని పూర్తిగా మార్చివేయడం, ముడుపులు ఇచ్చిన వారికే మద్యం తయారీ అవకాశం కల్పించడంపై ఈడీ ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ ముడుపుల సొమ్ములు షెల్ కంపెనీ ల్లోకి మళ్లించి అక్కడి నుంచి నిందితుల ఖాతాల్లోకి వచ్చేటట్లు కుట్రపూరితంగా వ్యవహరించారన్న సమాచారంపైనా ఆరా తీసింది. అప్పటిదాకా ఉన్న పాపులర్ బ్రాండ్లను పక్కనపెట్టి.. కొత్త బ్రాండ్లను తీసుకురావడానికి గల కారణం ఏమిటన్న దానిపై నిందితుల నుంచి ఈడీ సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలతో తదుపరి విచారణకు రావాలని ఈడీ నిర్దేశించింది. ఇక మద్యం కుంభకోణంలో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి వాసుదేవరెడ్డి, చాణక్యకు చెందిన రూ.441.61 కోట్లకు పైగా ఆస్తుల్ని ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది.



చైతన్యరథం

# పోలవరంపై కక్షకట్టిన జగన్!

## కాగ్ నివేదికతో బట్టబయలైన నిజస్వరూపం



ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంస పాలనలో పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేశాడు. తమ హయాంలో కేవలం 2.4 శాతం పనులు మాత్రమే జరగటం ఇందుకు ఉదాహరణ. 2014-19 మధ్య కాలంలో ఎక్కడా ప్రస్తావనలో రాని మొదటి దశ, రెండోదశ అనే ప్రస్తావనను జగన్ రెడ్డి తీసుకొచ్చాడు. స్వయంగా పార్లమెంట్ లో వైసీపీ పార్లమెంట్ సభ్యురాలు అడిగిన ప్రశ్న కేంద్ర జలశక్తి మంత్రి పోలవరం ఎత్తుపై ప్రకటన చేసి, మొదటి దశ రెండో దశ ప్రస్తావన తెచ్చినా అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం స్పందించకపోగా... ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వల్లే పోలవరం ఎత్తు తగ్గింపు అంటూ విషపు ప్రచారం చేస్తూ, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. పోలవరం నిర్వాసితులకు రూపాయి కూడా సాయం చేయకుండా మోసం చేశాడు. పోలవరం ముంపు మండలాలను తెలంగాణాలో కలపాలంటూ ముంపు గ్రామాల ప్రజలు నిరసలు చేస్తూ ఆందోళనలు చేసే స్థితికి తీసుకెళ్లాడు. పోలవరం అప్పుడు పూర్తి చేస్తా, ఇప్పుడు పూర్తి చేస్తానంటూ ఐదు సార్లు ప్రకటనలు చేసి... తీరా ఎప్పుడు పూర్తి చేస్తామో చెప్పలేం అసలు పోలవరం ప్రాజెక్టు మాకు అర్థం కాలేదు అనే స్థితికి పాలనను తీసుకెళ్లాడు. ఐదేళ్ల పాలనలో 2.4 శాతం పనులు చేసి పోలవరం పనులను వరదల్లో నిండా ముంచేశాడు.

2004 - 2014 మధ్య కాలంలో 10 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ఆర్ సీఎంగా ఉండి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించలేకపోయాడు. పొరుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించలేకపోయాడు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం సరైన వివరణ ఇవ్వలేకపోయాడు. 2019-2024 మధ్య కాలంలో అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ పోలవరం ఎత్తు తగ్గించుకోమని కోరితే 41.15 కి కుదించాడు.

### సాగునీటి రంగాన్ని విధ్వంసం చేసిన జగన్

నవ్యాంధ్రలో లోటు బడ్జెట్ లో ఉన్నా ఇటుక ఇటుక పేర్చుకుంటూ 2014-19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72 శాతానికి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు గారిది. పోలవరం కుడి కాలువ 95 శాతం, ఎడమ కాలువ పనులు 71 శాతం పూర్తి చేసి... 2021 జూన్ నాటికి పోలవరం పూర్తయ్యేలా ప్రణాళికలు రచించారు. 2019-2024 మధ్య కాలంలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై పగబట్టారు. జీఓ 365 తెచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 228 ప్రాజెక్టుల పనులను రద్దు చేశాడు. పోలవరం పనులను 15 నెలల పాటు నిలిపివేశాడు. రివర్స్ టెండరింగ్ పేరుతో రివర్స్ పాలన సాగించాడు. డయాఫ్రం వాల్ ధ్వంసం అయ్యేందుకు కారణం అయ్యాడు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశాడు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల వ్యయం పెంచుతూ జీఓలు ఇచ్చి ఒక్కపనిని మొదలు పెట్టలేదు. అన్నమయ్య, పింఛా డ్యాములు కొట్టుకుపోయి 39 మంది మరణానికి కారణం అయ్యాడు. శ్రీశైలం, పులిచింతల, ఎర్రకాలువ, తుంగభద్ర డ్యాముల గేట్లు తెగిపోయినా పట్టించుకోలేదు, మరమ్మతులకు నిధులు ఇవ్వలేదు. అలగనూరు, గోరుకల్లు, ఇతర ఎత్తిపోతల ప్రాజెక్టులకు, రిజర్వాయర్లకు పనులకు కనీసం కరెంట్ బిల్లులకు కూడా చెల్లించలేదు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో కనీసం 3 శాతం నిధులు కూడా సాగునీటి రంగానికి జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఖర్చు చేయలేదు. రాయలసీమలో 102 ప్రాజెక్టుల పనులను రద్దు చేసి రాయలసీమ ద్రోహిగా మిగిలాడు. వికాసం నుంచి విధ్వంసం దిశగా రాష్ట్రాన్ని జగన్ రెడ్డి తీసుకెళ్లాడు. సాగునీటి రంగాలకు ఎన్నికలు నిర్వహించకుండా కమిటీలను రద్దు చేశాడు. లష్కర్లను ఏర్పాటు చేయలేదు. వారికి ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయలేదు. డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేసి రాయలసీమ రైతుల గొంతు కోశాడు. ఇవేమీ చేయలేని జగన్ రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.1000 కోట్ల మట్టి పనులు చేసుకొని తన అనుయాయులకు ప్రభుత్వ సొమ్మును దారాదత్తం చేశాడు. ఎన్జీజీ స్టే ఇచ్చి 2020 లోనే ప్రాజెక్టును కేంద్రం నిలుపుదల చేసింది. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే... నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండానే, ఫీడర్ కెనాల్ నిర్మించకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నవ్వులపాలయ్యాడు. హంద్రీనీవా నీటి విడుదల పేరుతో కుప్పంలో సెట్టింగ్ గేట్లు పెట్టించి విడుదల చేసి, సాయంత్రానికి గేట్లు ఊడబీక్కోని పోయారు. ఇది జగన్ రెడ్డికి సాగునీటి రంగంపై, సాగునీటి ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ. ఇలా ఏ ప్రాజెక్టును పూర్తి చేయకుండా, ఏ ప్రాజెక్టును నిర్మించకుండా, నిధులు కేటాయించకుండా తన ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగాన్ని అస్తవ్యస్తం చేసి రూ.18 వేల కోట్ల బకాయిలు పెట్టి నేడు పోలవరం ప్రాజెక్టుపై తన విషపు పత్రిక సాక్షిలో తప్పుడు కథనాలను ప్రచురిస్తూ విష ప్రచారం చేస్తున్నాడు.



### పోలవరంపై జగన్ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన కాగ్ నివేదిక

- 2019 నుండి 2024 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టు అమలులో జరిగిన వైఫల్యాలు అలాగే నిర్లక్ష్యాన్ని భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (CAG) తన నివేదికలో రిపోర్ట్ నెం. 4 ఆఫ్ 2025 లో పలు కీలక అంశాలను వెల్లడించింది.
- 2014-19తో పోలిస్తే 2019-23 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్ ను తగ్గించింది. కేటాయించిన బడ్జెట్‌లో కేవలం తక్కువ నిధులు వినియోగించింది.
- భూసేకరణ, పునరావాసం అలాగే పునరుపాధి ఆర్ ఇ ఆర్ వంటి కీలక అంశాలను పట్టించుకోలేదు.
- తన హయాంలో దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌కు సంబంధించిన దిద్దుబాటుచర్యలను చేపట్టలేదు.
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకే కాంట్రాక్టర్‌తో రివర్స్ టెండరింగ్ ప్రక్రియను పూర్తి చేసి పనులను అప్పగించారు. దీంతో పోలవరం పనులు ఆలస్యం అయ్యాయి.
- పోటీ లేకుండా బిడ్డింగ్, టెండర్ నిబంధనల మార్పు చేసి నిర్దిష్ట కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చారు.
- నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లకు వడ్డీ లేని రివాల్వింగ్ ఫండ్ అలాగే ఇంప్రెస్ట్ మంజూరు చేయడం వల్ల ప్రభుత్వానికి వడ్డీల రూపంలో భారీ నష్టం వాటిల్లింది.
- సామాజిక ఆర్థిక సర్వేను పూర్తి చేయడంలో జాప్యం కారణంగా సవరించిన వ్యయ అంచనాలకు కేంద్ర ఆమోదం లభించలేదు.
- పునరావాస కాలనీలలో డ్రైనేజీలు, వీధి దీపాలతో పాటు సురక్షితమైన తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో విఫలమైంది.
- కేంద్ర జల సంఘం అలాగే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ఆమోదం లేకుండానే రెండు ఎత్తిపోతల పథకాలను అమలు చేయడం వల్ల ప్రభుత్వం ఎన్జీటీకి జరిమానా చెల్లించాల్సి వచ్చింది.
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ముంపు నివారణకు కట్టాల్సిన రక్షణ కరకట్టల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించారు.
- ప్రణాళికా లోపం, నిధుల మళ్లింపుతో పాటు టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం వల్ల గత వైసీపీ పాలనలో పోలవరం పనులు 2.4 శాతం మాత్రమే జరిగాయి.
- జగన్ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు ఆలస్యమవడమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లింది.

### కూటమి పాలనలో సాకారం కాబోతున్న పోలవరం

ఆంధ్రుల కల సాకారం కాబోతోంది. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కాబోతోంది. ఒక అటు ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమ రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగు నీరు పుష్కలంగా అందబోతోంది. పరిశ్రమలకు ప్రయోజనం కలగడమే కాకుండా కృష్ణా, గోదావరి డెల్టా పరిధిలో 23 లక్షల ఎకరాలకు ఏ ఢోకా లేకుండా సాగునీరు లభించబోతోంది. 20 టీఎంసీల నీరు ఉత్తరాంధ్ర పరిశ్రమలకు అందబోతున్నాయి. ఇవన్నీ మరో ఏడాదిలో మనకు కనిపించబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును శరవేగంగా నిర్మితమవుతూ 89 శాతం పనులు పూర్తి చేసుకున్నా... కేంద్రం నుంచి పరిపాలన అనుమతులు సాధించి, ముంపు మండలాల విలీనం, ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటివి సాధించినా అది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కృషి ఫలితమే. ఏమీ లేని ప్రాజెక్టు పనులను 72 శాతానికి తీసుకెళ్లిగా... జగన్ పాలనలో 2.4 శాతం పనులు మాత్రమే చేశాడు. ఈ 20 నెలల పాలనలో 15 శాతం పనులు పూర్తి చేసుకున్నాయి. మరో ఏడాదిలో ప్రాజెక్టు పూర్తయి ఆంధ్రుల జీవనాడి పోలవరం పరవళ్లు తొక్కనుంది.

### 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకున్నారు. తాజాగా 2026-27 బడ్జెట్ లో ఇప్పటికే పోలవరం పనులు 89 శాతం పూర్తయ్యాయి. పోలవరం భూ నిర్వాసితులకు 20 నెలల్లో రూ.2,100 కోట్లు విడుదల చేసి పోలవరం నిర్వాసితులకు అండగా నిలిచింది. పోలవరం కుడి కాలువ విస్తీర్ణం 22 వేల క్యూసెక్కులకు పెంచారు. ఎడమ కాలువ పనులు రూ.1200 కోట్లతో చేపట్టారు. 8 దశల్లో పనులు 90 శాతం పూర్తయ్యాయి. రూ.990 కోట్లతో నూతన డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నాం. ఈ నెలలో పూర్తి కాబోతోంది. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి. పోలవరం పునరావాసానికి సంబంధించి 1,00,099 ఎకరాలలో 86,985 ఎకరాలు సేకరించబడ్డాయి. మిగిలిన మొత్తాన్ని మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. పోలవరం నిర్వాసిత కుటుంబాల్లో 38,060కు గాను... 14,371 కుటుంబాలను ఇప్పటివరకు తరలించబడ్డాయి. మిగిలిన మొత్తం కుటుంబాలను డిసెంబర్ 2026 నాటికి తరలించే విధంగా పనులు జరుగుతున్నాయి. తొలిదశ పునరావాస కాలనీలు 26 పూర్తయ్యాయి. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి. 2026 డిసెంబర్ నాటిని ఆర్ అండ్ ఆర్ ను పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. పోలవరం పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు ఇటు గోదావరి, కృష్ణా డెల్టాకు సాగునీటిని అందించడంతో పాటుగా.... గోదావరి వరద జలాలను వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమల సాగర్ కు తరలించి అటు సోమశిల, రాయలసీమకు ఈ నీటిని వినియోగించుకునే విధంగా ప్రభుత్వం శరవేగంగా పనిచేస్తుంది.

- ప్రవీణ్ బోయ,
(అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్)

# ప్రజాదర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్

**• ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న తోయక జగదీశ్వరి**




పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌కు నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల నుంచి హాజరైన ప్రజలు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యేకి వినతి రూపంలో అందజేసి వివరించారు. పలు అంశాలపై ప్రజలు తమ ఆవేదనను తెలియజేశారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాలకు అవసరమైన అటవీ శాఖ అనుమతి కోసం ఎమ్మెల్యేని కలవడం జరిగింది. ఎమ్మెల్యే ప్రతి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# 20 రోజులుగా పెద్దపులి సంచారం... ప్రజల్లో భయం భయం



పోలవరం (చైతన్యరథం): పోలవరం జిల్లాలో గత 20 రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ పులి మొదట్లో పోలవరం జిల్లాలోని అడవి ప్రాంతాల్లో, రంపచోడవరం, అడ్డతీగల మండలాల పరిసరాల్లో కనిపించింది. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు తూర్పు గోదావరి (కాకినాడ) జిల్లాలోకి వెళ్లి, ఏలేశ్వరం మండలం పరింతడక, మర్రివీడు ప్రాంతాల్లో పశువులపై దాడులు చేసింది. అక్కడ గేదెలు, దూడలను దాడి చేసి చంపేసింది. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై, పులిని బంధించేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అయితే, పులి మళ్లీ తప్పించుకుని పోలవరం జిల్లాలోనికి తిరిగి ప్రవేశించింది. ప్రస్తుతం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని సర్రంపేట అడవి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని సూచించారు. పశువులను అడవి ప్రదేశాలకు తీసుకెళ్లి మేపవద్దని, రాత్రి వేళల్లో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని కోరారు.

పులిని సురక్షితంగా బంధించేందుకు పెద్ద ఎత్తున గాలింపు, ఆపరేషన్ చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం వంటి గ్రామాల పరిసరాల్లో పులి జాడలు, పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. యేలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**•ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పార్వతీపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఏపీలో టెన్త్ పరీక్షల... హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్

ఏపీలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఒక కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ ఏడాది నుంచి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. దీంతో పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు వీలు కలుగుతుంది.

గతంలో ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను వెతుక్కోవడానికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. స్మార్ట్‌ఫోన్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, పరీక్షా కేంద్రం చిరునామా, రూట్ మ్యాప్ వంటి వివరాలు కనిపిస్తాయి. దీనివల్ల విద్యార్థులు ఎలాంటి గందరగోళం లేకుండా సమయానికి కేంద్రానికి చేరుకోవచ్చు.

ఈ కొత్త హాల్‌టికెట్‌పై విద్యార్థి ఫొటో, రోల్ నంబర్‌తో పాటు లీప్ యాప్, ప్రభుత్వ రాజముద్ర కూడా ఉన్నాయి. పరీక్షల సమయ పట్టికను కూడా స్పష్టంగా పొందుపరిచారు. ఇప్పటికే విడుదలైన ఈ హాల్‌టికెట్లను పాఠశాలల యాజమాన్యాలు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందిస్తాయి. ఇదిలా ఉంటే.. విద్యార్థులకు మరో సౌకర్యం కూడా కల్పించారు. పరీక్షల సమయంలో హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది.

# ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి



నిడదవోలు (చైతన్యరథం): సమాజంలోని అట్టడుగు వర్గాలతోపాటు దివ్యాంగులకు ‘తదేకం ఫౌండేషన్’ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలులోని తన క్యాంప్ కార్యాలయంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రిబ్బన్ కట్ చేసి వాహనాలను ప్రారంభించారు. లబ్ధిదారులు కొప్పాక సీతారాంబాబు, ప్రగడదేవి, దాసరి శివలకు ట్రైసైకిళ్లు, అలాగే పిడుగు గోవిందరాజుకు ఎలక్ట్రికల్ స్కూటర్ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేట్ సంస్థ అయినప్పటికీ సామాజిక బాధ్యతతో తదేకం ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. తదేకం ఫౌండేషన్ సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా సహకరిస్తే పేదలకు మరింత మేలు జరుగుతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్... గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం




ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో చమురు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ ను నివారించడానికి, సిలిండర్లను న్యాయబద్ధంగా అందించడానికి భారత ప్రభుత్వం ఎల్పీజీ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుండి 25 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే భయంతో చాలామంది ముందస్తుగా బుకింగ్ చేసుకుంటున్నారు. గతంలో సగటున 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుక్ చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో ప్రభుత్వం బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చారు. తాజాగా దీనిని 25 రోజులకు పెంచారు. కమర్షియల్ వినియోగదారుల కంటే గృహ వినియోగదారులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని గ్యాస్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ.60 పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 పెంచింది. కాగా, ఎల్పీజీ విక్రయానికి అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే వంటి దేశాలు ముందుకు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని, దేశంలో ప్రస్తుతం సరిపడా ఇంధనం నిల్వలు ఉన్నాయని తెలిపింది.

# నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం (చైతన్యరథం): నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని రహదారులను రూపురేఖలు మార్చే విధంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషి చేస్తున్నారు. దేవరపల్లి పంచాయతీ పరిధిలోని సాస్కి నిధులు రూ. 2.77 కోట్లతో పేరం చెరువు నుంచి అచ్చియ్యపాలెం వరకు సుమారు 5 కిలోమీటర్లు, అచ్చియ్యపాలెం లింక్ రోడ్డు నుంచి బుచ్చియ్యపాలెం వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం నిధులు రూ.62 లక్షలతో గ్రామాల్లో సీసీ, మిగతా ప్రాంతాల్లో బీటీ రహదారులు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్ పనులను పరిశీలించి మహిళ కూలీలతో మాట్లాడారు... గ్రేడింగ్ సమయంలో ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు ఎమ్మెల్యే సూచించారు. ఎన్నో ఏళ్ల రోడ్డు కల నెరవేరడంతో అచ్చియ్యపాలెం, బుచ్చియ్యపాలెం పెద్దలు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుని సత్కరించారు.

# వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రైతులు

●పెద వడ్లపూడి ఎత్తిపోతల నాడు శ్రీకారం చుట్టింది నేడు పూర్తి చేసింది టీడీపీనే

●మూడు నియోజకవర్గాల ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ

●పెద వడ్లపూడి ఎత్తిపోతలను నేడు నారా లోకేష్ ప్రారంభించడం సంతోషం

●పొన్నూరు ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ

పొన్నూరు (చైతన్యరథం): 2014-19 టీడీపీ హయాంలో తలపెట్టిన రూ.14.88 కోట్ల నిధులతో ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ నిర్మించవలసిన హై లెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకంను తిరిగి నేడు టీడీపీ ప్రభుత్వ హయంలో నిర్మాణం పూర్తిచేసుకుని మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం కావడం సంతోషంగా ఉందని పొన్నూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర వ్యాఖ్యానించారు. మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల ప్రజలు వైసీపీకి అధికారం ఇచ్చినప్పటికీ మూడు నియోజకవర్గాలకు త్రాగు సాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ నాడు నిర్లక్ష్యానికి గురై నేడు ప్రారంభోత్సవం కావడం మాకు రైతుల ప్రజల పట్లున్న చిత్తశుద్ధికి నిదర్శనం. నారా లోకేష్ చొరవతో పూర్తయిన ఈ





ప్రాజెక్ట్ ద్వారా 25,344 ఎకరాలకు సాగు నీరు 13 ప్రధాన గ్రామాలకు త్రాగు నీరు అందనున్నాయి. మంగళగిరి, తెనాలి నియోజకవర్గాల వ్యవసాయంతో పాటు పొన్నూరు నియోజకవర్గంలోని తంగెళ్లమూడి, ఉప్పలపాడు, నంబూరు, శేకూరు, సుద్దపల్లి, అనుమర్లపూడి గ్రామాలకు త్రాగునీటితోపాటు 10,854 ఎకరాలకు సాగు అందించనున్న ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కావడం శుభపరిణామం. రైతులకు అందుబాటులోకి వచ్చిన ఈ ప్రాజెక్ట్ మూడు నియోజకవర్గ రైతుల్లో ఆనందాన్ని నింపడమే కాక మంగళగిరి, దుగ్గిరాల, పెదకాకాని, చేబ్రోలు, తెనాలి మండలాల్లోని 13 ప్రధాన గ్రామాలకు త్రాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారాన్ని చూపింది.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బూరుగుపల్లి

నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం ఉండ్రాజవరం మండలం వేలివెన్నులో చెక్కులను రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అందజేశారు. మొత్తం 67 మందికి రూ.24.53 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ.. నిడదవోలు నియోజకవర్గానికి ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.5.66 కోట్లు మంజూరు చేసి 908 మంది లబ్ధిదారులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సింహాద్రి రామకృష్ణ, వెలగన సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోని మహిళా ప్రజాప్రతినిధులలో 14 మంది బిలియనీర్లు.. మొదటి మూడు ప్లేసులూ ఏపీ ఎమ్మెల్యేలవే

●అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ నివేదిక విడుదల







దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధులలో (ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిపి) 14 మంది బిలియనీర్లు ఉన్నట్లు ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఏడీఆర్ సంస్థ భారతదేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం, ప్రాతినిధ్యం పేరుతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదికలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 543 మంది ఎంపీలు, 4123 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మొత్తంగా 4666 మంది ప్రజాప్రతినిధులలో మహిళల భాగస్వామ్యం 464 మాత్రమే. అంటే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం పది శాతం మాత్రమే ఉందని నివేదిక వెల్లడించింది. 543 మంది ఎంపీలలో 74 మంది మహిళలు ఉన్నారని.. అలాగే దేశంలోని 4123 మంది ఎమ్మెల్యేలలో మహిళా ఎమ్మెల్యేలు 390 మంది ఉన్నట్లు తెలిపింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల అఫిడవిట్లలోని వివరాల ఆధారంగా వారిపై నమోదైన కేసులు, వారి ఆస్తుల వివరాలను ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఉమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా పేరుతో మార్చి 8వ తేదీ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దేశంలోని మహిళా ప్రజా ప్రతినిధులలో 14 మంది బిలియనీర్లు ఉన్నట్లు ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. ఈ 14 మంది జాబితాలో ఏపీ టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మొదటి స్థానంలో ఉన్నట్లు ఏడీఆర్ సంస్థ వెల్లడించింది వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు ఎంపీగా వ్యవహరిస్తున్నారు.

ఈ 14 మంది మహిళా ప్రజాప్రతినిధుల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లని ఏడీఆర్ సంస్థ తెలిపింది. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రూ.716 కోట్లతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నారు. రెండో స్థానంలో కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ఉన్నారు. ఈమె ఆస్తుల విలువ రూ.388 కోట్లు. ఇక మూడో స్థానంలోనూ ఏపీ ఎమ్మెల్యేనే ఉండటం విశేషం.

మూడో స్థానంలో జనసేన పార్టీకి చెందిన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఉన్నారు. ఈమె ఆస్తుల విలువ రూ.291 కోట్లుగా ఏడీఆర్ సంస్థ నివేదికలో వెల్లడించింది. ఏపీలోని 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.74 కోట్లుగా ఉంటే.. తెలంగాణలోని 11 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.14 కోట్లుగా ఉందని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ నివేదిక వెల్లడించింది.

# 20 నెలల కాలంలో రూ.5 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసాం

●అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది : బడేటి రాధకృష్ణ



ఏలూరు (చైతన్యరథం): అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దాంట్లో భాగంగానే అవసరార్థులకు ఎటువంటి ఆలస్యం లేకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నిరంతరాయంగా అందిస్తున్నామని వెల్లడించారు. ఏలూరు అసెంబ్లీ నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. దీనిలో భాగంగా సోమవారం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న నియోజకవర్గానికి చెందిన 58 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 32లక్షల, 7వేల, 513 రూపాయల విలువైన చెక్కులను, 2లక్షల, 21వేల, 727 రూపాయల విలువైన ఒక ఎల్‌వోసీ కాపీని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పరంపర నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఈ విషయంలో అవసరార్థులందర్నీ చైతన్యపరుస్తోన్న కూటమి నాయకులను, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కేవలం 20నెలల కాలంలోనే 5కోట్ల, 5లక్షల, 39వేల, 612 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గంలోని బాధితులకు అందించి, వారికి భరోసా కల్పించామన్నారు. కోట్లాదిరూపాయలు సీఎం సహాయనిధి ద్వారా అందించి అనారోగ్యవంతులను ఆదుకుంటోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇదేతరహాలో రానున్న కాలంలో మరింత మంది బాధితులకు సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నాయకులు బెల్లపుకొండ కిషోర్ మరియు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

●జాంపేట ఖురేషి మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం 32వ డివిజన్ జాంపేట ఖురేషి మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా, ముస్లిం మైనారిటీ పెద్దలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల రక్షణకు, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మసీదులు, ఈద్గాలు, కబర్సాన్ల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. మైనారిటీల అభివృద్ధి, విద్య, ఆర్థిక పురోగతికి ప్రత్యేక పథకాలు అమలు చేయనుందని గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని, తమ జీవిత సౌధాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రత పరమార్థమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా బత్తిన నగర్లో లో వోల్టేజీ సమస్య పరిష్కారం కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్స్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే

## ప్రజాదర్బార్ లక్ష్యం : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ... వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

**పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి**

సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 56 మంది లబ్ధిదారులకు, 33 లక్షలు 92 వేలు చెక్కులను సోమవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీకి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నిర్మాణం పూర్తి చేస్తాం

◆ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి వెల్లడి





న్యూఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబివి) నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేస్తామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తంగా 587 కేజీబివి పాఠశాలలు ఉండగా ఆయా విద్యాలయాల్లో 528 పాఠశాలలు ప్రస్తుతం కార్యకలాపాల్లో ఉన్నాయని, మిగిలిన పాఠశాలలు నిర్మాణ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఎన్ని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయని, వాటి స్థితిగతుల వివరాలు, నిర్మాణం పూర్తికాని కేజీబివి విద్యాలయాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలిపాలని సోమవారం లోక్‌సభలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు సంబంధిత శాఖ పూర్తి భాధ్యతలు చూస్తున్న కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. ఎంపి కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు మంత్రి సవివరంగా, లిఖితపూర్వక సమాధానంను తెలిపారు. రాష్ట్రంలో 587 విద్యాలయాలు ఉండగా వాటిలో జిల్లాల వారీగా అనంతపురం జిల్లాలో అత్యధికంగా 50 , విజయనగరం, నంద్యాల, శ్రీ సత్యసాయి జిల్లాలలో 47 చొప్పున, శ్రీకాకుళంలో 44, ప్రకాశం జిల్లాలో 44 పాఠశాలలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వాటిలో 528 విద్యాలయాల్లో ఇప్పటికే కార్యకలాపాలు జరుగుతున్నాయని, పనిచేస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభం కాని విద్యాలయాలు 59 ఉండగా అందులో 10 పాఠశాలలు రద్దు చేయబడ్డాయని తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని మంత్రి తన సమాధానంలో వెల్లడించారు. రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలు ప్రధానంగా 2011-12, 2016-17 ,2017-18 సంవత్సరాల్లో మంజూరు చేయబడ్డాయని తెలిపారు. వీటిలో ఎక్కువగా 2016-17లో 26 పాఠశాలలు మంజూరు అయ్యాయన్నారు. నిర్మాణ దశలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వాటిని కార్యకలాపాల్లోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పనిచేయని కెజిబివి పాఠశాలల నిర్వహణ పథకం అమలును ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డ్ (పీఏబి) ద్వారా పర్యవేక్షిస్తున్నామని, అలాగే పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ద్వారా నెలవారీ మరియు అర్ధ వార్షిక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి సమాధానం ఇచ్చారు.

# సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ

◆ జాతిపిత మహాత్మా గాంధీ పవిత్ర స్థలాన్ని సందర్శించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని వెల్లడి



గన్నవరం (చైతన్యరథం): జాతిపిత మహాత్మా గాంధీ నివసించిన సబర్మతి ఆశ్రమాన్ని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సందర్శించారు. గుజరాత్లోని అహ్మదాబాద్ పట్టణానికి సమీపంలో సబర్మతినది ఒడ్డున 1917వ సంవత్సరం మహాత్మాగాంధీ ఈ ఆశ్రమాన్ని నిర్మించారు. అప్పటినుంచి 1930 సంవత్సరం వరకు గాంధీజీ ఇదే ఆశ్రమంలో నివసించారు. భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన దండయాత్రను 1930 మార్చ్ 12వ తేదీ ఇక్కడి నుంచే గాంధీజీ ప్రారంభించారు. సోమవారం ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ ఆశ్రమం మొత్తం కలియ తిరిగి ఆశ్రమ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని నేలకు నమస్కరించి గాంధీజీ వినియోగించిన వస్తువులను చూస్తూ ఆయన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రాత్మక పవిత్ర స్థలాన్ని సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చిందని ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. ఆ మహనీయుడు నడయాడిన పవిత్ర భూమిలో కొద్ది సమయం గడపటం ఉత్సాహాన్నిచ్చిందన్నారు. జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత అంకితభావంతో పని చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన టి20 ప్రపంచ కప్ ఫైనల్ పోటీని స్టేడియంలో ఉండి ప్రత్యక్షంగా తిలకించిన ఆయన భారత జట్టు తిరుగులేని ఆదిపత్యాన్ని ప్రదర్శించి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్టేడియంలోని దాదాపు 1.32 లక్షల మంది క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య ఉండి మ్యాచ్ తిలకించడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా పేర్కొన్నారు. ఇంతటి భారీ జనసమూహం మధ్య తాను ఎప్పుడు క్రికెట్ మ్యాచ్ చూడలేదని, ఇంత జన సమూహం ఉన్న బహిరంగ సభలలోనూ తాను ఇప్పటి వరకు పాల్గొనలేదని తెలిపారు. భారత జట్టు విజయాన్ని దగ్గరుండి చూడటం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. స్టేడియంలో ఉన్న జన సమూహం కన్నా ఎక్కువమంది (1.35లక్షలు) గన్నవరం నియోజకవర్గంలో తనకు ఓట్లు వేసి శాసనసభకు పంపించారని వారందరి సమస్యలు తీర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలపాలన్న ఆకాంక్ష కలిగిందన్నారు.



# మహిళలు ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలి

◆ జగ్గయ్యపేట ఏరియా హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ డ్రైవ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): మహిళలు తమ ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని, ఈ వ్యాక్సిన్ తీసుకుంటే భవిష్యత్తులో స్త్రీలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలను అడ్డుకోవచ్చునని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. సోమవారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట సీహెచ్‌సీ సూపరింటెండెంట్, యూపీహెచ్‌సీ వైద్యుల ఆధ్వర్యంలో ప్రారంభించి, వ్యాక్సిన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... మహిళల ఆరోగ్య రక్షణకు HPV వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. సాధారణంగా 9 నుండి 14 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం అత్యంత ప్రయోజనకరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలను చేపడుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# కేంద్ర మాజీమంత్రి కావూరి సాంబశివరావు మరణ వార్తలపై... కుటుంబ సభ్యుల స్పందన



కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు ఆరోగ్యం విషమంగా ఉంది. తీవ్ర అస్వస్థతతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కావూరి సాంబశివరావు చికిత్స పొందుతున్నారు. అయితే కావూరి సాంబశివరావు మరణించారంటూ సోమవారం రోజు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నేతలు కూడా దీనిపై స్పందించారు. అయితే కావూరి మరణవార్తలపై ఆయన కుటుంబసభ్యులు స్పందించారు. ఈ వార్తల్లో నిజం లేదని.. ఆయనకు ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని వెల్లడించారు. కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కావూరి సాంబశివరావు .. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కావూరి సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో.. ఆయనకు వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నారు. అయితే కావూరి సాంబశివరావు మరణించారంటూ సోమవారం రోజున మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో పలువురు రాజకీయ ప్రముఖులు కూడా దీనిపై స్పందిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అయితే కావూరి సాంబశివరావు మరణం వార్తలపై ఆయన కుటుంబసభ్యులు స్పందించారు. కావూరి కన్నుమూశారనే వార్తల్లో నిజం లేదని తెలిపారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కావూరి సాంబశివరావు చికిత్స పొందుతున్నారని కుటుంబసభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని.. వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు, కావూరి సాంబశివరావు చికిత్స పొందుతున్నారని, దయచేసి ఇలాంటి వదంతులను ప్రసారం చేయవద్దని కోరారు. కావూరు సాంబశివరావు 1943 అక్టోబర్ రెండో తేదీన జన్మించారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా వ్యాపారవేత్తగానూ పేరు తెచ్చుకున్నారు. ఐదు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, ఒకసారి కేంద్ర జౌళిశాఖ మంత్రిగా కావూరి పనిచేశారు. 1984,1989, 1998 ఎన్నికల్లో మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు కావూరి. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో జౌళిశాఖ మంత్రిగా పనిచేశారు. అయితే 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కావూరి రాజకీయ ప్రస్థానం మారిపోయింది. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఆయన.. 2014 తర్వాత బీజేపీ పార్టీలో చేరారు. ఆ తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యారు.

# వేసవిలో నీటి ఎద్దడి రానివ్వొద్దు

## అధికారులకు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆదేశం



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): ప్రకాశం జిల్లాలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ తాగునీటి పథకాలు, పైప్‌లైన్ పనులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వేసవి కాలం దృష్ట్యా ఏ ఒక్క గ్రామంలోనూ నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిధుల కొరత లేకుండా చూస్తామని, పెండింగులో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

జిల్లా అభివృద్ధి సూచికను మెరుగుపరచడంలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. "పై స్థాయి అధికారుల నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగుల వరకు అందరూ సమన్వయంతో పని చేయాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి పరిష్కరించాలి" అని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పరీక్షలకు ఉత్సాహంగా సిద్ధం కావాలి

## పదవ తరగతి విద్యార్థులకు మంత్రి డాక్టర్ డోలా పిలుపు

ఒంగోలు (చైతన్యరథం): పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఒంగోలు, మార్కాపురం జిల్లాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో మంత్రి డిఎస్‌బీవీ స్వామి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్షల పట్ల భయం పోగొట్టేలా విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలివిద్యార్థులు కొద్దిపాటి అనారోగ్యానికి గురైనా నిర్లక్ష్యం చేయకుండా వైద్యం అందించాలన్నారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తోందన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు.

# సంక్షేమ సారథి చంద్రబాబు చొరవతో చురుగ్గా అభివృద్ధి పనులు

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): దాదాపు 48 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నెల్లూరు, మైపాడు రోడ్డు నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాహం మంత్రులు అధికారుల సహకారంతో దాదాపు 50 శాతం పనులు పూర్తి చేయగలిగామని, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరు పేట మండలం దేవిస్ పేట వద్ద యాగర్ల జంక్షన్ వద్ద 1 కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జ్ నిర్మాణ పనులకు ఆమె శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం. అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో ఇందుకూరు పేట మండలంలో 63 కోట్ల వ్యయంతో 227 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాలు, మరమత్తులు చేశామన్నారు. నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలు జరుగుతూ యాక్సిడెంట్ జోన్‌గా మారిన దేవిస్ పేట జంక్షన్ లో ఈ బ్రిడ్జ్ నిర్మాణంతో రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖం పడుతాయన్నారు. నెల్లూరు, మైపాడు రోడ్డుకు సంబంధించి ఇప్పటికే మైపాడు, నర్సాపురం, రావూరు, జగదేవి పేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని రోడ్డు విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించారన్నారు. వివిధ శాఖల సమన్వయంతో నుడా సహకారంతో విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రోడ్డు నిర్మాణం పూర్తయితే గంగపట్నం చాముండి అమ్మవారి భక్తులకు మరియు మైపాడు సముద్ర తీరం వెళ్లే పర్యాటకులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ధాన్య సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు. గత రబీ సీజన్ లానే ధాన్య సేకరణ చేసిన 48 గంటలలో రైతుల ఖాతాలలో హమాలీ కూలీలతో సహా ప్రభుత్వం చెల్లిస్తుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. రైతులు, మిల్లర్లు, అధికారులు పరస్పర సమన్వయంతో ధాన్య సేకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. గత సీజన్లో ట్రాక్టర్ల బకాయిలకు సంబంధించి ప్రభుత్వం 36 లక్షల నిధులు విడుదల చేసిందని బిల్లులు తీసుకొచ్చి రైతులు బకాయిల తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దర్శి క్రికెట్ స్టేడియానికి రాష్ట్రస్థాయి గుర్తింపునకు కృషి

## డాక్టర్‌గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి (చైతన్యరథం): పట్టణం, శివరాజ్ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియాన్ని ఇటీవల కలెక్టర్ పరిశీలించారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ త్వరలో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ వారితో సంప్రదించి రాష్ట్ర స్థాయి లో దర్శి క్రికెట్ స్టేడియం నకు గుర్తింపు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ మేనేజర్ శివకుమార్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి క్రికెట్ స్టేడియంను సందర్శించటం జరిగినది. వారితో పాటు ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వంశీ, జిల్లా ఏసీఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు, వారి కమిటీ సభ్యులు బలరాం, దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





# నైపుణ్య శిక్షణా సంస్థల బలోపేతానికి కేంద్రం కృషి

## మౌలిక సదుపాయాల కల్పన, బోధకుల సామర్థ్యం పెంపుదలకు నిధులు ఎంపీ దగ్గుమళ్ల ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

చిత్తూరు (చైతన్యరథం): భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, యువతీ, యువకుల్లో వ్యవస్థాపకత్వాన్ని పెంపొందించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు తెలియజేశారు. సోమవారం ఢిల్లీ లోక్ సభలో "నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్కు" సంబంధించిన వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖను కోరారు. ఇందుకు తక్షణం స్పందించిన కేంద్ర నైపుణ్య శాఖ మంత్రి శాఖ మంత్రి జయంత్ చౌదరి లిఖిత పూర్వకంగా తనకు సమాధానమిచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్నానని చెప్పారు. ఏపీలో ఎన్ఎస్టీఐ ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాల శిక్షణ, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పన వ్యవస్థాపకత్వాన్ని పెంపొందించడం వీలవుతుందని భావించి తాను నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్కు" సంబంధించిన వివరాలను కోరినట్లు చెప్పారు. ఇందులో ముఖ్యంగా నైపుణ్య శిక్షణా సంస్థలు ఎన్ఎస్టీఐ దేశంలో ఎన్ని ఉన్నాయి..? వాటి సంఖ్య ఎంత? ఏ రాష్ట్రాల్లో, ఏ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా ఎన్ఎస్టీఐ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిందా అని అడిగారు. ముఖ్యంగా ఏఐ వంటి కోర్సులు ఇవ్వడానికి, ప్రతిపాదనలో స్థలం, సామర్థ్యం, ఖర్చు, సమయం ఏమిటి?..కొత్తఎన్ఎస్టీఐ, ఉన్న వాటిలో ఏ కొత్త కోర్సులు ఇవ్వబోతున్నారని ప్రశ్నించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలా నిర్ణయిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ఎస్టీఐ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందా పరిశ్రమల భాగస్వామ్యం కోరారా అని ఆరా తీశారు. జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎన్ఎస్టీఐలో మల్టీ శిక్షణా మౌలిక సదుపాయాలు, బోధకుల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తోందన్న అంశాలను సభ ముందుంచినట్లు చిత్తూరు ఎంపీ వివరించారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర నైపుణ్య శాఖ మంత్రి జయంత్ చౌదరి స్పందించి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణా సంస్థలు దేశవ్యాప్తంగా 33 ఉన్నాయనీ.., ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఏర్పాటుకు కేంద్రం అంగీకరించి, 2025 అక్టోబర్ 28 ఆమోదముద్ర వేసినట్లు కూడా తెలియజేశారు. మూడేళ్ల కాల పరిమితి, 100 కోట్ల వ్యయంతో, నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్" ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమైనట్లు వివరించినట్లు చెప్పారు. విశాఖపట్నంలో ఉన్న ఎన్ఎస్టీఐ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌లో 50 మంది శిక్షణ పొందుతున్నారనీ,. కొత్త ఎన్ఎస్టీఐతో సహా కొత్త కోర్సులు ప్రారంభం అవుతాయన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు రూపొందిస్తారని తెలియజేశారు. నైపుణ్య శిక్షణా సంస్థల మౌలిక సదుపాయాలు, బోధకుల సామర్థ్యం పెంచడానికి ప్రభుత్వం ప్రధానమంత్రి స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయబిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ అప్‌గ్రేడెడ్ పథకం ప్రవేశపెట్టిందని వెల్లడించారు. 60,000 కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. ఇందులో భాగంగా 5 ఎన్ఎస్టీఐ నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంస్థలను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, పరిశ్రమల భాగస్వామ్యంతో దీనికి 1,500 కోట్లు కేటాయించిందనిఎంపీ వివరించారు.

# మహిళల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం

## రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత



పెనుకొండ (చైతన్యరథం): మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సగ భాగం హక్కు కల్పించిన అన్న ఎన్టీఆర్ కల్పిస్తే, విద్యా, ఉద్యోగాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. డ్వాక్రా సంఘాలను స్థాపించి వంటింటికే పరిమితమైన మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచి, ఆర్థిక స్వాతంత్ర్య తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాజకీయాల్లో కూడా మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్న ఘనత కూడా ఆయనదేనన్నారు. దీపం -1, దీపం -2 పథకాల రూపకల్పన చేశారన్నారు. స్త్రీ విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. తల్లికి వందన పథకం ద్వారా ఇంటిలో ఎందరు బిడ్డలు ఉంటే, అందరికీ రూ.15 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో మహిళలను అన్ని విధాలా అవమానాల పాలయ్యారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, సీఎం చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. జిల్లాలో పెనుకొండలో అత్యధికంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళికులు సిద్ధం చేశామన్నారు. ఆసక్తి కలిగిన వారు ముందుకొస్తే, వారి చేత మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులు తయారు చేసేలా శిక్షణ అందజేసి, రుణాలిచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామన్నారు. పెనుకొండలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు నియోజక వర్గ వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా మహిళలు పెద్ద ఎత్తున తరలొచ్చారు. వచ్చిన వారందరికీ మంత్రి సవిత చీర, గాజులతో కలిపి పసుపు కుంకుమ అందజేశారు. అంతకుముందు తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను మంత్రి సవిత ప్రారంభించారు. అక్కడి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి తరలొచ్చారు. డ్వాక్రా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, సతీష్ కుమార్, ఇతర అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పీఏబీఆర్ కుడికాలువ పరిధిలో చెరువులు 50శాతమైనా నిండాలి

## హెచ్చెల్సీ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రాప్తాడు, (చైతన్యరథం): వేసవిని దృష్టిలో ఉంచుకుని ఓ వైపు ప్రజలకు, రైతులకు మరోవైపు గొర్రెలు, మేకలు, పశువులు ఇతర జంతుజాలానికి ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హెచ్చెల్సీ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఈ సుధాకర రావు, ఈఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీఈఈలు రాధాకృష్ణ, గంగాధర్ బాబు, ఏఈఈ శివశంకరప్ప, ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రస్తుతం పీఏబిఆర్ కుడికాలువకు సరఫరా అవుతున్న నీటి గురించి చర్చించారు. ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో ఎన్ని చెరువులకు నీరు అందిందన్నది ఆరా తీశారు. ఏప్రిల్ 15వరకు నీటి సరఫరా జరుగుతుందని.. అన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అయితే నీటి చౌర్యానికి పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని.. అందుకే చెరువులకు కనీసం 50శాతం నీరైనా వస్తే.. భూగర్భజలాలు తగ్గిపోకుండా ఉంటాయన్నారు. తద్వారా తాగునీటి సమస్య చాలా వరకు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడా ప్రజలకు, రైతులకు, పశువులకు ఇతర జంతుజాలానికి నీటి కొరత ఉండకుండా చూడాలన్నారు. అలాగే ప్రజలు కూడా కాలువలో నీరు వస్తోందని.. మోటార్లు పెట్టడం, గండి కొట్టడం వంటివి చేయవద్దన్నారు. ప్రధాన్యత వారిగా అన్ని చెరువులకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# కూటమి పాలనలో మహిళలే మహారాణులు

## మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి

మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వేలాది మంది మహిళలు నియోజకవర్గవ్యాప్తంగా పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దఎత్తున ప్రాధాన్యతనిస్తోందన్నారు. మహిళలకు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన ఘనత తెలుగుదేశంపార్టీ సొంతం అన్నారు. అన్న ఎన్టీఆర్ మొదలు నేడు చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ వరకు మహిళా సంక్షేమమానికి తొలిప్రాధాన్యతనిస్తూ మహిళలకు సముచిత గౌరవాన్ని ఇస్తున్నారన్నారు. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోని పలు డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి పథకం కోసం రూ.375.15కోట్ల చెక్కును డ్వాక్రా మహిళలకు మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎం ఎస్‌రాజు అందించారు. మడకశిర నియోజకవర్గంలోని 15మంది గర్భిణీ స్త్రీలకు సొంత అన్నయ్య చేసిన విధంగా ఎమ్మెల్యే సామూహిక సీమంతాలు నిర్వహించారు. వారికి చీర, సారె పెట్టి సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు.

మహిళల పట్ల జగన్మోహన్ రెడ్డిది కపట ప్రేమే

మహిళల పట్ల జగన్మోహన్ రెడ్డి చూపించేది అంతా కపట ప్రేమ అని దుర్మార్గుడిని మరోసారి నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, కేంద్రంలోని నరేంద్రమోదీ సహాయసహకారాలతో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రి నారా లోకేష్ సమన్వయంతో కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, రక్షణకు కట్టుబడి పనిచేస్తోంది....భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందన్నారు. ఇలాంటి గొప్ప నాయకత్వంలోని మన కూటమి ప్రభుత్వం, మహిళా పక్షపాతి ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే బాధ్యత మీది....మీకు అన్ని విధాలా అండగా నిలిచి, మీ హక్కులను కాపాడుతూ, మీకు రక్షణ కల్పిస్తూ. మిమ్మల్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం మా బాధ్యత. మరొక్కసారి మహిళామూర్తులందరికీ "అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్, సీడీపీఓ, ఐసీడీఎస్ సిబ్బంది, డీఎంహెచ్ఓ, ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.







రాయదుర్గం మండలం బి.ఎన్.హళ్లి గ్రామంలో రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మై టీడీపీ యాప్ ఆవిష్కరణ

## పాల్గొన్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి

ప్రొద్దుటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా మై టీడీమీ యాప్ ఫ్లెక్సీలు ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య, ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, టిడిపి నాయకులు వద్ది బాలుడు, బొర్రా రామాంజనేయులు, చౌడం వెంకట కొండయ్య, కామిశెట్టి బాబు, మాడెం సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై తెలుగు తేజం

## సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్‌గా డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల




విల్లెమ్‌స్టాడ్, కురాకో: ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థ 'సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ' (St.Martinus University) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్‌గా సుప్రసిద్ధ వైద్య నిపుణుడు డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల నియమితులయ్యారు. వైద్య రంగంలో మూడు దశాబ్దాలకు పైగా విశేష అనుభవం, అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన్ను ఈ అత్యున్నత పదవికి ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది.

### వైద్య రంగంలో అపార అనుభవం

డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల కేవలం వైద్యుడిగానే కాకుండా సమర్థవంతమైన వ్యూహకర్తగా, విద్యావేత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. గతంలో ఆయన ప్రపంచంలోని అతిపెద్ద హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ల్లో ఒకటైన 'ఐహెచ్‌హెచ్ హెల్త్‌కేర్' (IHH Healthcare)లో భాగమైన గ్లోబల్ హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన హయాంలో గ్లోబల్ హాస్పిటల్స్ మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (కాలేయం, కిడ్నీ, గుండె, ఊపిరితిత్తుల మార్పిడి) రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పింది.

### కీలక మైలురాళ్లు, పురస్కారాలు

**న్యూరాలజిస్ట్‌గా గుర్తింపు:** న్యూరో-క్రిటికల్ కేర్, సంక్లిష్టమైన న్యూరో సర్జరీల్లో అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

**వైద్య పర్యాటకం:** భారతదేశాన్ని అంతర్జాతీయ వైద్య పర్యాటక కేంద్రం (Medical Tourism Hub)గా తీర్చిదిద్దడంలో ఆయన కృషి అనన్యం.

**విద్యా సేవలు:** బోన్ సెకర్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్నప్పుడు, రెసిడెంట్ డాక్టర్ల ద్వారా 1992, 1996ల్లో "అవుట్ స్టాండింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్" అవార్డులు అందుకున్నారు.

### యూనివర్శిటీ లక్ష్యాలు

డాక్టర్ పొలిచెర్ల నాయకత్వంలో సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ ఈ కింది అంశాలపై దృష్టి సారించనుంది:
- అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు, అక్రిడిటేషన్ పెంపు.
- అమెరికా, కరేబియన్, ఆసియా దేశాల్లో క్లినికల్ అనుబంధాలను విస్తరించడం.
- అధునాతన పరిశోధనలు, స్పెషాలిటీ శిక్షణ కార్యక్రమాల అభివృద్ధి.
- విద్యార్థులను USMLE, అంతర్జాతీయ రెసిడెన్సీలకు సిద్ధం చేయడం.

డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల నియామకంపై సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఆయన మార్గదర్శకత్వంలో విశ్వవిద్యాలయం వైద్య విద్యా రంగంలో కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాయి.

**అత్యున్నత విద్య:** అమెరికాలోని డెట్రాయిట్‌లో ఉన్న 'వేన్ స్టేట్ యూనివర్శిటీ' నుంచి న్యూరాలజీలో రెసిడెన్సీ, ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి), స్లీప్ మెడిసిన్ మరియు న్యూరో-రిహాబిలిటేషన్ వంటి ప్రత్యేక విభాగాల్లో ఫెలోషిప్ పూర్తి చేశారు.

**వైద్య నిపుణుడిగా:** అమెరికాలోని సెయింట్ జాన్స్ హాస్పిటల్‌లో న్యూరాలజీ విభాగంలో సీనియర్ వైద్యుడిగా ఆయనకు అపారమైన అనుభవం ఉంది. ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్సన్స్, మైగ్రేన్ చికిత్సల్లో ఆయన నిష్ణాతులు.

### సినీ రంగంలోనూ...

డాక్టర్ హరనాథ్ వైద్య రంగంలోనే కాకుండా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. 'హోప్', 'చంద్రహాస్', 'ప్రేమాయ నమః', 'అలెక్స్', 'వెన్నెల' వంటి పలు చిత్రాల్లో నటించడమే కాకుండా వాటిని నిర్మించారు.

**జాతీయ అవార్డు:** ఆయన నిర్మించిన 'హోప్' (2006) చిత్రం సామాజిక అంశాలపై ఉత్తమ చిత్రంగా జాతీయ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది.

**కన్నడ చిత్ర రంగం:** ఆయన నటించిన కన్నడ చిత్రం 'పారిస్ ప్రణయ' 2003లో ఫిలింఫేర్ ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది.

### కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం...

తల్లి డాక్టర్ పొలిచెర్ల వరలక్ష్మమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చీఫ్ ఉమెన్ మెడికల్ ఆఫీసర్‌గా తిరుపతిలో సేవలందించారు.

### లోకనాయక్ ఫౌండేషన్ అవార్డు (2025)

వైద్య, సామాజిక రంగాల్లో చేసిన సేవలకు గతేడాది విశాఖపట్నంలో జరిగిన వేడుకలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, గంటా శ్రీనివాసరావు తదితర ప్రముఖుల సమక్షంలో డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు అందుకున్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

## టాంటెక్స్ 'వనితా వేదిక' ఆధ్వర్యంలో తెలుగు మహిళల ఫిట్‌నెస్ మంత్ర

ఫ్రిస్కో: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (TANTEX) మహిళా విభాగమైన 'వనితా వేదిక' ఆధ్వర్యంలో ఫ్రిస్కోలోని The10YEC యూత్ ఎక్సలెన్స్ సెంటర్లో United in Wellness: Celebrating Women in Our Community కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రవాస తెలుగు మహిళల ఆరోగ్యం, సంక్షేమం, సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు జరిగిన ఈ వేడుకలో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన యోగా సెషన్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం వైద్య నిపుణులు పాల్గొన్న చర్చా కార్యక్రమంలో మహిళల ఆరోగ్య సమస్యలు, నివారణోపాయాలపై విపులంగా చర్చించారు. సామాజిక దృక్పథంతో నిర్వహించిన క్లోతింగ్ డ్రైవ్ ద్వారా చీరలు, లెహంగాలు, జ్యువెలరీ సేకరించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో టాంటెక్స్ అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి (734-709-9968), వనితా వేదిక చైర్ దీపికా పేట (405-443-1539) కీలక పాత్ర పోషించారు. వీరికి బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్ దయాకర్ మాడ, కార్యవర్గ సభ్యులు ఉదయ్‌కిరణ్ నిడిగంటి, సునీల్ సురపరాజు, ఎల్ఎన్ కోయ, ఇతర సభ్యులు సహకరించారు. రాజేష్ కల్లెపల్లి, లక్కీ చార్ట్స్ వంటి సంస్థలు ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్లుగా వ్యవహరించాయి. వందలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం తెలుగు సమాజంలో ఆరోగ్యం పట్ల కొత్త స్ఫూర్తి నింపింది.

# గల్ఫ్ నుంచి భారత్‌కు...

- 50 విమానాలు నడిపేందుకు ఎయిర్‌లైన్స్ ప్రణాళిక
- టికెట్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిఘా
- ప్రయాణికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమన్న పౌర విమానయాన శాఖ




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిర పరిస్థితులు దృష్ట్యా భారత్, ఆయా దేశాల మధ్య విమాన రాకపోకలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూనే విమాన సర్వీసులు సాఫీగా సాగేలా ఎయిర్‌లైన్స్ సంస్థలతో నిరంతరం సమన్వయం చేస్తోంది.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం పశ్చిమ ఆసియా నుంచి భారత్‌కు మొత్తం 50 ఇన్ బౌండ్ విమానాలను నడపాలని ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్, అకాసా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేశాయి. అంతకు ముందు శనివారం 51 విమానాల ద్వారా 8,175 మంది ప్రయాణికులు భారత్‌కు క్షేమంగా చేరుకున్నారు. ఆదివారం 49 విమానాలను నడిపారు.

### ప్రభుత్వ పర్యవేక్షణ - టికెట్ ధరలపై నియంత్రణ

దుబాయ్, అబుదాబి, జెడ్డా, మస్కట్ వంటి ప్రధాన విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. యుద్ధ వాతావరణం లేదా ఎయిర్‌స్పేస్ నిబంధనల వల్ల విమాన మార్గాల్లో మార్పులు చేయాల్సి వస్తోంది. ఇదే క్రమంలో ప్రయాణికులకు భారంగా మారకుండా, విమాన టికెట్ ధరలు అమాంతం పెరగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎయిర్‌లైన్స్ సంస్థలు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా మంత్రిత్వ శాఖ నిఘా ఉంచింది.




### ప్రయాణికులకు సూచనలు

పరిస్థితులు అనుకూలిస్తే విమానాల సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రస్తుత అనిశ్చితి దృష్ట్యా ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందే సంబంధిత ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్లు లేదా కస్టమర్ కేర్ ద్వారా విమాన షెడ్యూల్ మార్పులను సరిచూసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలు విడుదల చేయనుంది.

# జూన్ 19, 20 తేదీల్లో 'మాతా' 2వ మహాసభలు

ఆస్టిన్: మన అమెరికా తెలుగు సంఘం (మాతా) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'మాతా 2వ కన్వెన్షన్-26' సన్నాహక కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో నిర్వహించిన 'కన్వెన్షన్ కిక్‌ఆఫ్', 'ఆస్టిన్ చాప్టర్ లాంచ్' వేడుకలు అత్యంత ఉత్సాహంగా సాగాయి.

ఈ నెల ఏడవ తేదీ శనివారం సాయంత్రం ఆరు గంటలకు సెడార్ పార్క్‌లోని 'నాగాస్ ఇండియన్ క్యూజిన్' వేదికగా జరిగింది.

కన్వెన్షన్ వివరాలు: జూన్ 19, 20 తేదీల్లో గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్లో మాతా 2వ మహాసభలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఆస్టిన్ బృందం: ఆస్టిన్ చాప్టర్ బాధ్యులను ఈ సందర్భంగా పరిచయం చేశారు. శారధి వల్లభజోస్యుల, అను వనకురు, రఘు అర్గుల, బద్రి మాచర్ల చాప్టర్ ప్రతినిధులుగా వ్యవహరించారు.

ముఖ్య అతిథులు: 'మాతా' ప్రెసిడెంట్ రమణ కిరణ్ దుద్దాగి, కన్వీనర్ శ్రీధర్ గూడల, సహ కన్వీనర్లు టోనీ జన్ను, దాము గేదెల సహా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని కన్వెన్షన్ విజయవంతానికి పిలుపునిచ్చారు.

స్థానిక తెలుగు ప్రజలందరినీ ఏకతాటిపైకి తెస్తూ 'మాతా' సంస్థ చేపడుతున్న ఈ సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు అమెరికాలోని తెలుగువారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

చైతన్యరథం

# దౌత్యమార్గాలే పశ్చిమాసియా ఘర్షణలకు పరిష్కారం



## రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్

పశ్చిమాసియా ఘర్షణల వేళ.. సోమవారం విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. అక్కడి పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని, వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని వెల్లడించారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని పిలుపునిచ్చారు. "ఈ సంక్షోభ సమయంలో సంయమనం పాటించి, దౌత్యమార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మన ప్రభుత్వం ఫిబ్రవరి 20న ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో పరిణామాలు మనందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి. వాటిపై ఎప్పటికప్పుడు మోదీ సమీక్ష జరుపుతున్నారు. ఇరాన్ నాయకులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ ప్రాంతంలోని ఘర్షణలు మన దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలపైన గణనీయమైన ప్రభావం చూపుతాయి. మన ఇంధన భద్రతకు ఈ ప్రాంతం ఎంతో కీలకం. అక్కడి నుంచే మన అవసరాలకు కావాల్సిన చమురు, గ్యాస్ వస్తోంది. అలాగే లక్షలాదిమంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వారి గురించే మా ఆందోళన. అలాగే అక్కడ చిక్కుకొన్నవారిని తిరిగి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత వినియోగదారుల ప్రయోజనాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. అందుకే అవసరమైనచోట మన ఇంధన సంస్థల ప్రయత్నాలకు దౌత్యమార్గాల ద్వారా మద్దతు ఇచ్చాం" అని జైశంకర్ వెల్లడించారు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. కువైట్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాల సమీపంలో పేలుళ్లు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో చిక్కుకుపోయారు. ఇప్పటికే వారిని తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ప్రత్యేక విమానాలను నడుపుతోంది. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌక 'ఐరిస్ దేనా'ను అమెరికా ముంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన మరో నౌక ఐరిస్ లావన్‌కు తిరుగు ప్రయాణంలో సాంకేతిక సమస్య తలెత్తింది.

దాంతో ఆ నౌకను కొచ్చి ఓడరేవులో నిలిపేందుకు అంగీకరించాలని ఇరాన్ కోరగా భారత ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది. దీనిపై జైశంకర్ స్పందించారు. "ఈ క్లిష్ట సమయంలో ఆ దేశంతో సంప్రదింపులు జరపడం కష్టంగా ఉంది. ఐరిస్ లావన్ యుద్ధనౌకకు భారత ప్రభుత్వం ఆశ్రయం ఇవ్వడంపై ఇరాన్ విదేశాంగ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది" అని మంత్రి వెల్లడించారు.

# యాసిడ్‌దాడి బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఉత్తర్వులు



యాసిడ్ దాడుల బాధితులకు పరిహారం కల్పించే విషయంలో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేలా విధానాన్ని రూపొందించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేని పక్షంలో, బాధితుల జీవనాధారం కోసం భత్యం చెల్లించేలా విధానాలు రూపొందించాలని సూచించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. యాసిడ్ దాడి బాధితులకు ప్రభుత్వ విభాగాలు/ఏజెన్సీల్లో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేరో స్పష్టమైన కారణాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలను ఆదేశించింది. యాసిడ్ దాడుల కేసులకు సంబంధించి గతంలోనూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో నేరగాళ్లకు తీవ్రమైన కఠిన శిక్షలు విధించేలా చట్టాన్ని సవరించాలని నాడు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. అవసరమైతే దోషుల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోకూడదని ప్రశ్నించింది. హరియాణాకు చెందిన ఓ యాసిడ్ దాడి బాధితురాలి పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.



# పశ్చిమాసియాలో భారతీయులు

### నిరంతరాయంగా స్వదేశానికి రప్పించే ప్రక్రియ

### వెల్లడించిన కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజరాహ్, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# వెనుతిరిగిన విమానాలు



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయల్దేరిన ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. ఏడు గంటల పాటు ప్రయాణించిన విమానం ఇథియోపియా సరిహద్దులో ప్రవేశిస్తున్న సమయంలో గగనతల ఆంక్షల కారణంగా వెనక్కి మళ్లాల్సి వచ్చినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. ఇండిగో తెలిపిన వివరాల ప్రకారం.. తమ ఎయిర్లైన్స్కు చెందిన విమానం సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయల్దేరింది. పశ్చిమాసియాలో పలు దేశాల గగనతలాలు మూసి ఉండడంతో.. మరోమార్గంలో గల్ఫ్ ఆఫ్ అడెన్, ఆఫ్రికా మీదుగా ఏడు గంటలపాటు ప్రయాణించి ఇథియోపియా సరిహద్దుకు చేరుకుంది. మరో నాలుగు గంటల్లో మాంచెస్టర్ చేరుకోవాల్సి ఉండగా.. చివరి నిమిషంలో ఇథియోపియా ప్రభుత్వం గగనతల ఆంక్షలు విధించింది. దీంతో విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చింది. ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించే అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు విమానయాన సంస్థ అధికారులు తెలిపారు.

### కరూర్ తొక్కిసలాట కేసులో

# నటుడు విజయ్‌కు మళ్లీ సీబీఐ సమన్లు

కరూర్ తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత, నటుడు విజయ్‌కు సీబీఐ మరోసారి సమన్లు జారీ చేసింది. మార్చి10న విచారణకు హాజరుకావాలని సూచించింది. గతేడాది సెప్టెంబరు 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచారసభలో తొక్కిసలాట జరిగి.. 41 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తు సంస్థ విచారణకు హాజరుకావాలని సమన్లు జారీ చేసింది. కరూర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండడంతో.. విచారణలో భాగంగా విజయ్ ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలోని దర్యాప్తు కార్యాలయానికి హాజరయ్యారు. ఇప్పటివరకు తాము సేకరించిన ఆధారాల పై విజయ్ స్పష్టతనివ్వాల్సి ఉండడంతో అతడికి మరోసారి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ర్యాలీ సమయంలో జనసమూహ నిర్వహణ ఏర్పాట్లు, ఈవెంట్ వేదికకు మంజూరుచేసిన అనుమతులు, టీవీకే పార్టీ, తమిళనాడు ప్రభుత్వం వాదనలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త




నకిలీ వెబ్‌సైట్‌ల విషయంలో కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది. అమాయకులను మోసం చేసి డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు చేసే ప్రయత్నాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. సమగ్ర శిక్షా అభియాన్ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా మోసగాళ్లు, ఉద్యోగావకాశాలు కల్పిస్తామనే సాకుతో డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు చేసింది. ఈ నకిలీ వెబ్‌సైట్‌తో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెబుతూ పోస్టు చేసింది. ఏవైనా ఉద్యోగ నోటిఫికేషన్లు, నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లోనే చెక్ చేసుకోవాలని కోరింది. దేనికైనా దరఖాస్తు చేసే ముందు. లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసే ముందు సంబంధిత వెబ్సైట్లను జాగ్రత్తగా చెక్ చేయాలని సూచించింది. ఎప్పటికప్పుడు. అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మాయగాళ్ల వలకు చిక్కొద్దని కోరింది.

# యుద్ధంలో ప్రమాదకర మలుపు!

- ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలపై దాడులు
- అంతరిక్ష సంస్థ హెడ్‌క్వార్టర్స్, ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్ట్ ధ్వంసం
- 'గల్ఫ్'లోని చమురు రిఫైనరీలు, ఎయిర్‌పోర్ట్‌లపై దాడులు
- బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ బేస్‌పై దాడి
- 21 మంది యూఎస్ సైనికులు చనిపోయినట్టు వార్తలు
- సౌదీలో ఒక భారతీయుడు సహా ఇద్దరి మృతి
- కువైట్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణి దాడి
- ఉప్పు నీటిని తాగునీటిగా మార్చే కేంద్రాలపైనా..
- ఇరాన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గల్ఫ్ దేశాలు



దుబాయ్/వాషింగ్టన్: పశ్చిమాసియా యుద్ధం ప్రమాదకర మలుపు తిరుగుతోంది. ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని స్థితిలో పరస్పర దాడులు మిలిటరీ, రక్షణ పరిమితులు దాటి విపరీత పరిణామాల వైపు దారితీస్తున్నాయి.పౌర ఆస్తులు,చమురు రిఫైన రీలు, చమురు నిల్వ కేంద్రాలు, విమానాశ్రయాలు వంటి కీలక మౌలిక సదుపాయాల విధ్వంసం వైపు అడుగులు పడుతున్నాయి. ఇరాన్‌లోని విమానాశ్రయాలు, పారిశ్రామిక ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్, అమెరికా.. తాజాగా పెట్రోలియం నిల్వ కేంద్రాలను, తాగునీటి కోసం ఉద్దేశించిన డీసాలినేషన్ ప్లాంట్లనూ లక్ష్యంగా చేసుకున్నాయి. ఇరాన్ అంతరిక్ష సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసంచేశాయి. ఈదాడుల్లో ఆస్పత్రులు, స్కూళ్లు కూడా దెబ్బతింటున్నాయి. మరో వైపు అరబ్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతో పాటు చమురు రిఫైనరీలు, పౌర విమానాశ్రయాలు, హోటళ్లు, జనావాసాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు పడుతున్నాయి. తాజాగా డీసాలినేషన్ ప్లాంట్లపైనా ఇరాన్ డ్రోన్లు ప్రయోగిస్తోంది.

### టెహ్రాన్‌లో ఆయిల్ డిపోపై భారీ దాడి

ఇరాన్ రాజధాని టెహ్రాన్ శివార్లలో అల్బోర్జ్ ప్రావిన్స్‌లో ఉన్న నాలుగు భారీ ఇంధన నిల్వ కేంద్రాలు, ఒక డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పై అమెరికా, ఇజ్రాయెల్ ఆదివారం దాడి చేశాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారని, 21 మంది గాయపడ్డారని ఇరాన్ వార్తా సంస్థ టాస్నిమ్ వెల్లడించింది. ఇది తీవ్రమైన యుద్ధనేరం కిందకే వస్తుంది" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు. ఇరాన్ మిలటరీ వ్యవస్థలకు ఇంధనాన్ని సరఫరా చేస్తున్నందునే ఆయిల్ డిపోలపై దాడి చేశామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇంధన కేంద్రాలపై దాడుల నేపథ్యంలో.. ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అందించే ఇంధ న కోటాను వారానికి 30 లీటర్ల నుంచి 20 లీటర్లకు తగ్గించింది.

### ఇరాన్ అంతరిక్ష సంస్థ హెడ్‌క్వార్టర్స్ ధ్వంసం

టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ స్పేస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష సంస్థకు చెందిన పరిశోధన, కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఈ కార్యాలయంలోనే ఉన్నాయని.. ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఇరాన్ ప్రయోగించిన ఖయ్యామ్ ఉపగ్రహ నియంత్రణ విభాగం కూడా ఇందులోనే ఉందని పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ఎయిర్ పోర్టులో ఎఫ్-14 యుద్ధ విమానాలను, క్షిపణి రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామని వెల్లడించింది. నార్వేలోని అమెరికా ఎంబసీ వద్ద ఆదివారం పేలుడు సంభవించింది. అయితే ఈ పేలుడుతో పెద్దగా నష్టమేమీ జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని నార్వే వెల్లడించింది. పేలుడుకు పాల్పడినవారి కోసం గాలిస్తున్నట్టు తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎంబసీలపై ఇరాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో నార్వేలో పేలుడు చర్చనీయాంశంగా మారిం ది. ఇరాన్‌కు మద్దతుగా రంగంలోకి దిగిన హెజ్బొల్లా తీవ్రవాద సంస్థను అణచివేసేందుకు ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు చేస్తోంది. లెబనాన్‌లోని 20 పట్టణాల్లో క్షిపణులు, యుద్ధ విమానా లతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో మృతుల సంఖ్య 394కు పెరిగిందని, అందులో 83 మంది పిల్లలు ఉన్నారని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఇరాన్‌వ్యాప్తంగా 10 వేల పౌర ఆవాసాలు ధ్వంసమయ్యాయని రెడ్ క్రిసెంట్ సొసైటీ తెలిపింది. ఇరాన్ దాడుల్లో 1,929 మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది.

### అరబ్ గల్ఫ్ దేశాలపై దాడులు ఆపని ఇరాన్

అరబ్ గల్ఫ్ దేశాలపై దాడిపట్ల తాము క్షమాపణ కోరుతున్నా మని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రకటించినా.. దాడులు మాత్రం ఆగలేదు. అమెరికా, ఇజ్రాయెల్‌లే తొలుత ఇరాన్‌పై యుద్ధం మొదలుపెట్టాయని, అలాంటప్పుడు రక్షణ కోసం గల్ఫ్‌లో ని ఆ దేశాల స్థావరాలపై దాడులు చేసేందుకు ఇరాన్‌కు హక్కు ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఆదివారం స్పష్టం చేశారు. ఈ క్రమంలో యూఏఈపై ఇరాన్ పెద్ద సంఖ్యలో డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది. అబుధాబి ప్రాంతంలో వరుసగా పేలుళ్లు వినిపించాయి. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను మధ్యలోనే అడ్డుకోవడంతో వాటి శకలాలు పడి పలుచోట్ల మంటలు అంటు కున్నాయి. ఈ ఘటనల్లో ఒకరు మరణించగా, కొందరు గాయ పడ్డారు. ఆదివారం ఒక్కరోజే ఇరాన్ 16 క్షిపణులు, 117 డ్రోన్లను ప్రయోగించిందని.. మొత్తం క్షిపణులను, చాలా వరకు డ్రోన్లను విజయవంతంగా అడ్డుకున్నామని యూఏఈ వెల్లడించింది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఒక ప్రభుత్వ భవనంపై క్షిపణులు, డ్రోన్ల దాడి జరిగింది. ఇరాన్ దాడుల్లో ఇప్పటివరకు ఇద్దరు అధికారులు మృతిచెందినట్టు కువైట్ వెల్లడించింది. ఇక సౌదీలోని అల్ ఖర్జ్ ప్రాంతంలోని అమెరికా రాడార్ వ్యవస్థపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. సౌదీ రక్షణ వ్యవస్థ వాటిని మధ్యలోనే అడ్డుకుంది. ఆ శకలాలు పడి, పేలుళ్లు సంభవించడంతో ఒక భారతీయుడు, ఒక బంగ్లాదేశీయుడు మృతిచెందారు. మరో 12 మంది గాయపడ్డారు.

### ఇరాన్‌పై అరబ్ గల్ఫ్ దేశాల ఆగ్రహం

సౌదీ, కువైట్, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్ తదితర అరబ్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాల పై, రిఫైనరీలు,విమానాశ్రయాలపై ఇరాన్ దాడులు చేసినా ఇప్పటివరకు.. ఆ దేశాలు ప్రతిదాడులు చేయలేదు.తోటి ముస్లిం దేశంకావడం, ప్రతి దాడు లు చేస్తే ఇస్లాం దేశాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుం దన్న భావనతో మిన్నకుండిపోయాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లు, క్షిపణులను అడ్డుకోవడానికే పరిమితమయ్యాయి.అయితే పౌర ఆవాసాలు, రిఫైనరీల వంటివాటిపై ఇరాన్ దాడులను తీవ్రంగా తప్పుపడుతూ, అవసరమైతే ప్రతిదాడులకు దిగుతామని తాజాగా అరబ్ లీగ్ హెచ్చరించింది. ఈ మేరకు 8 దేశాల కూటమి ఆదివారం ప్రకటన జారీ చేసింది. ఇరాన్‌లోని డీసాలినేషన్ ప్లాంటుపై యూఏఈ దాడి చేసి ధ్వంసం చేసిందన్న వార్తలు వచ్చాయి.కానీ ఆదాడి తాముచేయలేదని యూఏఈ ప్రకటించింది.అయితే ఇరాన్‌పై గల్ఫ్ దేశాలు దాడికి ప్రయ త్నిసే..తాము తీవ్రస్థాయిలో ప్రతిస్పందించాల్సి వస్తుందని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ హెచ్చరించారు. ఇరుగుపొరుగు దేశాలతో తమకు ఎలాంటి శత్రుత్వం లేదని,కానీకానీ శత్రు దేశానికి అనుకూలంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

### మంచి నీటిపైనా తప్పని దాడులు

పశ్చిమాసియాలోని ఎడారి ప్రాంత దేశాల్లో మంచినీటి కొరత ఎక్కువ. సముద్రపు నీటిని 'డీసాలినేషన్' ప్లాంట్లలో శుద్ధిచేసి తాగేనీటిగా మార్చుకుని వినియోగిస్తుంటారు. తాజా ఘర్షణల్లో ఈ డీసాలినేషన్ ప్లాంట్లను కూడా ధ్వంసం చేసుకుం టున్నారు. శనివారం ఇరాన్‌కు చెందిన ఖెష్మ్ దీవిలోని డీసాలి నేషన్ ప్లాంట్‌ను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ప్రతిగా బహ్రె యిన్‌లోని డీసాలినేషన్ ప్లాంట్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఈ క్రమంలో ఇరాన్‌లోని మరో ప్లాంట్‌పైనా దాడి జరిగింది. యూఏఈ ఆ దాడి చేసిందని ప్రచారం జరిగినా.. తాము కాదని ఆ దేశం ఖండించింది.



## మొజ్తాబా ఖమేనీకి పుతిన్ అభినందనలు

### కొత్త సుప్రీంను టార్గెట్ చేయవద్దన్న చైనా

టెహ్రాన్: అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు జరిపి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీని మట్టుబెట్టడంతో పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ తన దాడులను లెబనాన్, బీరుట్‌కు విస్తరించింది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడు తోంది. ఇరాన్‌ను విడగొట్టి దేశం నుంచి చమురును తరలించా లని అమెరికా ప్లాన్ చేస్తోందని టెహ్రాన్ ఆరోపిస్తోంది. ఇరాన్ కొత్త సుప్రీం నేతగా ఎన్నికైన మొజ్తాబా ఖమేనీకి పూర్తి బాసటగా నిలుస్తామని ఆదేశ మిలటరీ ప్రకటించింది. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం నేతకు రష్యా అభినందనలు చెప్పగా, కొత్త సుప్రీంను మట్టుబెడతామంటూ ఇజ్రాయెల్ మిలటరీ చేస్తున్న హెచ్చరికలతో చైనా విభేదించింది.

### దేశాన్ని ముందుకు నడిపించండి: పుతిన్

ఇరాన్ కొత్త సుప్రీం నేతగా నియమితులైన మొజ్తాబా ఖమేనీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ అభినందనలు తెలియజేశారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. మొజ్తాబా తన తండ్రి అలీ ఖమేనీ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశాన్ని గౌరవప్రదంగా ముందుకు నడిపిస్తారన్న ఆశాభావాన్ని పుతిన్ వ్యక్తం చేశారు. కొత్త నేత ప్రస్తుత సంక్లిష్ట దశలో దేశానికి దిశానిర్దేశం చేస్తూ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తారని నమ్ముతున్నట్టు పేర్కొన్నారు.

### నాయకత్వ మార్పిడి అంతర్గత విషయం: చైనా

ఇరాన్ సుప్రీం నేతగా ఎవరిని ఎన్నుకున్నా తమ తదుపరి టార్గెట్ ఆయనే అవుతాడని ఇజ్రాయెల్ మిటలరీ ఇటీవల చేసిన హెచ్చరికలపై చైనా ఘాటుగా స్పందించింది. నాయకత్వ మార్పి డి అనేది ఆదేశ అంతర్గత వ్యవహారమని, ఇరాన్ సార్వభౌమా ధికారం, భద్రత, ప్రాంతీయ సమగ్రతను తప్పనిసరిగా గౌరవించాలని బీజింగ్ ఒక ప్రకటనలో పేర్కొంది.

## కొత్త సుప్రీం నాయకుడిని ఎన్నుకున్న ఇరాన్!

ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడం అయతుల్లా అలీ ఖమేనీ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణం తర్వాత కొత్త నేతను ఎన్నుకునేందుకు అక్కడి ప్రభుత్వంలోని అగ్ర నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఖమేనీ వారసుడిని ఎన్నుకున్నట్లు తెలుస్తోం ది. కానీ కొత్త నాయకుడి పేరు ఇంకా బహిరంగంగా ప్రకటించలేదు. ఈ ఎన్నిక కోసం ఇరాన్‌లోని అతిపెద్ద పాలక వ్యవస్థ అయిన అసెంబ్లీ ఆదివారం సమావేశమైంది. మత గురువులు ఈ అసెంబ్లీలో నిపుణులుగా ఉన్నారని సమాచారం. ఇరాన్ కొత్త నాయకుడి ఎన్నిక కోసం 88 మందికి సభ్యత్వం ఉంటుంది.

# ట్రంప్‌ను చంపడానికి ఇరాన్ కుట్ర!

*ఆ రెండు ప్లాన్స్ ఫెయిల్..*

*ప్రముఖ మీడియా సంస్థ కథనం*

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28వ తేదీన రెండు దేశాలు టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబుల వర్షం కురిపించాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు భార్య, కూతురు, అల్లుడు, మనవడు చనిపోయారు. యుద్ధం పదవ రోజుకు చేరుకుంది. ఇరాన్ ఒంటరిగానే పోరాటం చేస్తోంది. అరబ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్‌లపై దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై మిస్సైల్స్ వర్షం కురిపిస్తోంది. ఇదిలా ఉంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపడానికి ఇరాన్ కుట్ర చేసినట్లు అమెరికాకు చెందిన ఓ ప్రముఖ మీడియా సంస్థ పేర్కొంది. ఆ ప్రముఖ మీడియా సంస్థ కథనం ప్రకారం.. ఇరాన్ 2024లో రెండు సార్లు ట్రంప్‌ను చంపడానికి కుట్ర చేసింది. ఇందు కోసం టీమ్‌లను కూడా రంగంలోకి దింపింది.



2024లో ట్రంప్ అధ్యక్ష పదవి పోటీలో ఉన్నారు. జోరుగా ప్రచారాలు నిర్వహిస్తూ ఉన్నారు. అమెరికాలోని ఓ ఇరాన్ స్పై ట్రంప్‌ను చంపడానికి అమెరికాకు చెందిన ఇద్దరు హంతకులకు సుపారీ ఇచ్చాడు. అయితే వీరిద్దరూ పోలీసులకు దొరికిపోయారు. వీరిలో ఒకరిని పాకిస్థాన్‌కు చెందిన ఆసిఫ్ రజా మర్చంట్‌గా గుర్తించారు. 2020లో అమెరికా చేసిన దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసీమ్ సోలెమని చనిపోయాడు. దీనికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇరాన్ ట్రంప్‌ను చంపడానికి పూనుకుంది. మరో ప్లాన్‌లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్.. ఫర్హద్ షకేరీ అనే వ్యక్తిని ట్రంప్‌ను చంపడానికి పురమాయించింది. 7 రోజుల్లోనే ట్రంప్‌ను చంపాలని అతడికి ఆదేశాలు జారీ చేసింది. ఒక వేళ ట్రంప్‌ను చంపలేకపోతే.. ప్లాన్‌ను ఎన్నికలు అయిపోయే వరకు వాయిదా వేస్తామని చెప్పింది. ట్రంప్ ఆ ఎన్నికల్లో ఓడిపోతే చంపటం సులభం అవుతుందని ఇరాన్ భావించింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఆదేశాల మేరకు షకేరీ న్యూయార్క్‌కు చెందిన కార్లీస్లే రివెరా, జోనాదన్ లోడ్‌హోల్ట్‌లకు సుపారీ ఇచ్చాడు. ట్రంప్‌ను చంపడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. దాడి జరగక ముందే పోలీసులు షకేరీని అరెస్ట్ చేశారు. ఇలా రెండు సార్లు ఇరాన్ చేసిన ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి.

# టీ20 ప్రపంచకప్ టాపర్లు వీరే..

అద్భుతమైన ఆటతీరుతో టీ20 ప్రపంచకప్ 2020ను టీమ్ ఇండియా-కైవసం చేసుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో సమష్టి కృషితో ఈ విజయం సాధ్యమైంది. ఈ నేపథ్యంలో ఈ ప్రపంచ కప్‌లో టాపర్ల వివరాలు, ముఖ్యమైన గణాంకాలను ఒకసారి పరిశీలిద్దాం.

**అత్యధిక సిక్సర్లు**

- ఒకమ్యాచ్‌లో అత్యధిక స్కోరుకొట్టింది కెనడా ప్లేయర్ యువరాజ్ సమ్రా. 110 పరుగులు చేశాడు.
- ఉత్తమ బ్యాటింగ్ సగటు జింబాబ్వే బ్యాటర్ బ్రియాన్ బెన్నెట్. 146 సగటుతో అదరగొట్టాడు.
- 100కి పైగా పరుగులు చేసిన బ్యాటర్లలో ఉత్తమ స్ట్రయిక్ రేట్ (200) ఫిన్ అలెన్ (న్యూజిలాండ్) నమోదు చేశాడు.
- అత్యధిక సిక్స్‌లు నమోదు చేసిన బ్యాటర్ భారత్ ఓపెనర్ సంజు శాంసన్. 5 మ్యాచ్లో 24 సిక్స్‌లు బాదాడు.

**ఫాస్టెస్ట్ సెంచరీ**

- టోర్నమెంట్ 4 అర్ధ శతకాలతో అత్యధిక ఫిఫ్టీలు బాదిన బ్యాటర్లలో టిమ్ సీఫర్ట్ టాప్‌లో నిలిచాడు.



- ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు ఫిన్ అలెన్ పేరిట నమోదైంది. న్యూజిలాండ్‌కు చెందిన ఈ విధ్వంసక బ్యాటర్ దక్షిణాఫ్రికాపై 33 బంతుల్లో శతకం నమోదు చేశాడు.
- టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టింది భారత పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా. 8 మ్యాచుల్లో 14 వికెట్లు తీసుకున్నాడు..
- ప్రపంచ కప్‌లో ఎక్కువ డాట్ బాల్స్ వేసింది ఇంగ్లాండ్‌కి చెందిన జోఫ్రా ఆర్చర్. మొత్తంగా 86 డాట్ బాల్స్ వేశాడు..

**అత్యధిక విజయాలు**

- ఈ టోర్నీలో భారత్ 9 మ్యాచుల్లో 8 విజయాలు సాధించింది. దీంతో గెలుపు శాతం 88.9గా నమోదైంది.
- వికెట్ల వారీగా భారీ విజయం న్యూజిలాండ్‌ది. యూఏఈపై 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.ఇక పరుగుల వారీగా అయితే వెస్టిండీస్‌దే ఆ రికార్డు. జింబాబ్వేపై 107పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.
- ఈ ప్రపంచకప్‌లో ఎక్కువ క్యాచ్‌లు పట్టింది న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ మొత్తంగా 11 క్యాచ్‌లు అందుకున్నాడు.
- అత్యధిక పరుగులరికార్డు పాకిస్థాన్‌కి చెందిన సహిబ్జాద ఫర్హానికి దక్కింది. 7మ్యాచుల్లో 383 పరుగులు చేశాడు. అత్యధిక ఫోర్లు(37) ఘనతా అతనిదే.

## వారు లేకుండా ప్రపంచకప్ గెలవని భారత్!





సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు టీ20 ప్రపంచ కప్2026ను కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన తుదిపోరులో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. దీంతో టీ20 ఫార్మాట్‌లో ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను అందుకుంది. రెండు వన్డే, మూడు టీ20లు కలిపి మొత్తంగా ఐదు ప్రపంచ కప్‌లను భారత్ తన ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో టీమిండియా ప్రపంచ కప్ విజయాల వెనక ఉన్న ఓ ఇంట్రస్టింగ్ విషయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. 1983లో భారత్ జట్టు తొలిసారి వన్డే ప్రపంచ కప్‌ను ముద్దాడింది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2026ను కైవసం చేసు కుంది. 1983 నుంచి తాజాగా టీ20 వరల్డ్‌కప్ 2026 వరకు భారత్ గెలిచిన ప్రతి వరల్డ్ కప్‌లో తప్పనిసరిగా ఒక సర్దార్, ఒక కేరళ ఆటగాడు జట్టులో భాగమయ్యారు. వారు లేకుండా ఇప్పటి వరకు భారత్ ఒక్క ప్రపంచకప్ కూడా గెలవలేదు. 1983లో బల్వీందర్ సంధూ (సర్దార్), సునీల్ వాల్సన్ (కేరళ)తో ఈ సెంటిమెంట్ మొదలైంది. 2007 (టీ20), 2011 (వన్డే) ప్రపంచకప్‌లలో హర్భజన్‌సింగ్ (సర్దార్), శ్రీశాంత్ (కేరళ) కీలక పాత్ర పోషించారు. అలానే 2024, 2026 టీ20 ప్రపంచ కప్ లలో సంజు శాంసన్ (కేరళ), అర్ష్‌దీప్ సింగ్ (సర్దార్) సంప్రదాయాన్ని కొనసాగించారు.

---

***భారత ప్రపంచకప్ విజయాలలో సర్దార్, కేరళకు చెందిన ఆటగాళ్లు***

---

***1983 వన్డే ప్రపంచ కప్ : సునీల్ వాల్సన్, బల్వీందర్ సంధు***
***2007 టీ20 ప్రపంచ కప్: శ్రీశాంత్, హర్భజన్‌సింగ్***
***2011 వన్డే ప్రపంచ కప్: శ్రీశాంత్, హర్భజన్‌సింగ్***
***2024 టీ20 ప్రపంచ కప్: సంజు శాంసన్, అర్ష్‌దీప్‌సింగ్***
***2026 టీ20 ప్రపంచకప్: సంజు శాంసన్, అర్ష్‌దీప్‌సింగ్***

---

టీ20 ప్రపంచకప్ 2026లో సంజు శాంసన్ అద్భుత ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ద టోర్నీని గెలుచుకున్నాడు. సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన సూపర్-8 మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై అజేయమైన 97 పరుగులు చేశాడు. అది గాలివాటం కాదు... అని నిరూపిస్తూ.. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 89, ఫైనల్లో న్యూజిలాం డ్‌పై 89 పరుగులు చేసి జట్టు టైటిల్ అందుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. అలానే 2024 ప్రపంచకప్‌లో టాప్ వికెట్ టేకర్‌గా (17 వికెట్లు) నిలిచి అర్ష్‌దీప్ సింగ్.. తాజా ఎడిషన్‌లోనూ (2026) ఇంచుమించు అదే తరహా ప్రదర్శనలతో (9 వికెట్లు) షేకింగ్ సర్దార్ అనిపించుకున్నాడు.

## వారి నిర్ణయాలు అద్భుతం.. టీమిండియాపై పాక్ దిగ్గజం ప్రశంసలు



టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత భారత క్రికెట్‌జట్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యలు చెప్పాడు. అదే సమయంలో రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. కొత్త జట్టు, సరికొత్త విధానాలతో ముందుకెళ్లిన భారత్.. ప్రస్తుతం వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది.ఈనేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం షోయబ్ అక్తర్ భారత క్రికెట్ వ్యవస్థను ప్రత్యేకంగా కొనియాడాడు. రోహిత్, విరాట్ వంటి దిగ్గజాలు లేకుండా యువ ప్లేయర్లకు అవకాశం ఇవ్వడంపై ఆయన స్పందించాడు. 'భారత్ విజయానికి ప్రధాన కారణం వారి విధానం, వ్యవస్థ. ముఖ్యంగా టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు అద్భుతం.బీసీసీఐ క్రికెట్ వ్యవస్థపై భారీగా పెట్టుబడులు పెట్టింది. రంజీ ట్రోఫీ ఆడే యువఆటగాళ్లకు అవకాశాలు కల్పించింది. గౌతమ్ గంభీర్..తనపై వచ్చిన విమర్శలను పట్టించుకోకుండా యువ ప్లేయర్లపై నమ్మకం ఉంచాడు. అభిషేక్ శర్మ వంటి ప్లేయర్లు ఎంతో పరిపక్వత చూపించారు.వారు ఎంతోనేర్చుకోవాల్సి ఉంది.అలాగే సంజు శాంసన్‌పై గంభీర్ పెట్టిన నమ్మకం జట్టుకు ఎంతో మేలు చేసింది.

**రో-కో లేకుండానే..**

కోహ్లీ, రోహిత్ శర్మ 2024 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీ20లకు వీడ్కోలు పలికిన విషయంతెలిసిందే.కొత్త జట్టును నిర్మించేందుకు భారత జట్టు ముందుకు సాగిందని అక్తర్ వ్యాఖ్యానించాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండానే భారత్ బరిలోకి దిగింది. ఆ నిర్ణయం సరైందని ఇప్పుడు ఫలితాలే చెబుతున్నాయి. ప్రతిభ ఆధారంగా అవకాశాలు ఇస్తే విజయాలు వస్తాయని భారత్ నిరూపించింది.యువ ప్లేయర్లకు అవకాశాలు ఇవ్వడం వల్లే ఈ విజయం సాధ్యమైంది.మరో ప్రపంచకప్‌ను కూడా టీమిండియానే గెలుస్తుంది. డగౌట్‌లో రోహిత్‌శర్మ, ధోనీ నిలబడటం చూస్తే చాలా ఆనందంగా అనిపించింది' అని అక్తర్ పేర్కొన్నాడు.

## ఆ సమయంలో సచిన్ సహాయం చేశారు

### విజయం వెనుక కథ చెప్పిన సంజూ శాంసన్

సంజూ శాంసన్.. ప్రస్తుతం టీమిండియా క్రికెట్ అభిమానులకు ఎంతో ఇష్టమైన క్రికెటర్‌గా మారిపోయాడు. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో అత్యంత కీలకమైన మ్యాచ్‌లలో అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. వరుసగా వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్ మ్యాచ్‌ల్లో భారీ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈటోర్నీలో కేవలం ఐదు మ్యాచ్‌లు మాత్రమే ఆడి 321 పరుగులు చేశాడు. అంతేకాదు,'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా కూడా నిలిచాడు.తన విజయం వెనుక మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడని సంజూ వెల్లడించాడు. 'దేశం తరఫున ఇలాంటి మెగా టోర్నీలో ఆడాలని కలలు కంటూనే ఉన్నా.అందుకోసం ఎంతోశ్రమించా. ఆసమయంలో నాకు సచిన్ టెండూల్కర్ గుర్తు కొచ్చారు. ఆయనతో నిరంతరం మాట్లాడుతూనే ఉన్నా. నిన్న కూడా మాట్లాడా. ఆయనే నాకు కాల్ చేశారు. 'ఎలా ఆలోచిస్తున్నావు' అని నన్ను అడిగారు. సచిన్ లాంటి దిగ్గజంనుంచి గైడెన్స్ తీసుకోవడం ఎంతోమేలు చేసింది. గేమ్‌కు ఎలా ప్రిపేర్ కావాలి,మ్యాచ్‌పై అవగాహన మొదలైన విషయాల గురించి సచిన్‌తో మాట్లాడాను' అంటూ సంజూ పేర్కొన్నాడు. '2024 ప్రపంచకప్ టీమ్‌లో నేనూ సభ్యుడినే. కానీ, నాకు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించలేదు. నాకే ఎందుకు ఇలా జరిగిందని బాధపడ్డా. ఈటోర్నీ కోసం నాసన్నద్ధ త రెండేళ్ల కిందటే మొదలైంది.ఇది నాకు ఒక కలలా ఉంది. చాలా సంతోషంగా ఉంది. క్లిష్ట సమయంలో నాకు సహాయంగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని సంజూ అన్నాడు.





# వైట్ శారీలో... ముత్యంలా



రిద్ధి కుమార్... తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. రీసెంట్‌గా ప్రభాస్‌తో కలిసి 'రాజా సాబ్' మూవీ చేయడంతో ఆమె మరింత మందికి పరిచయమైంది. ఆ తర్వాత క్రేజ్ బాగా పెరిగింది. ఆ క్రేజ్‌ను కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తూ ఫాలోవర్లకు టచ్‌లో ఉంటోంది. తాజాగా రిద్ధి హెవీ ఎంబ్రాయిడరీ ఉన్న స్లీవ్ లెస్ శారీలో మెరిసింది. ఈ అవుట్‌ఫిట్ ముత్యాలతో రూపొందించడం వల్ల చాలా అందంగా కనిపిస్తోంది. అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా అమ్మడు సింపుల్ గ్రీన్‌కలర్ స్టోన్ చైన్‌తో పెయిరప్ చేయడంతో ఆమె అందం రెట్టింపైంది. ఈ ఫొటోలను చూసి నెటిజన్లు వాటికి లైకులు కొడుతూ వాటిని వైరల్ చేస్తున్నారు.

# ప్రేమతో నీ శ్రీని...



నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తనకు కాబోయే సతీమణి కావ్యను అభిమానులకు పరిచయం చేశారు. ఆమెతో ఉన్న ప్రేమానుబంధాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'నిశ్చితార్థం జరిగిందా' అని ప్రతి ఒక్కరూ అడుగుతున్నారని, ఆదివారం జరిగింది చిన్న వేడుక మాత్రమేనని తెలిపారు. సంబరాలు ఇప్పుడే మొదలయ్యాయని త్వరలోనే తేదీలను ప్రకటిస్తానని వెల్లడించారు. "కావ్యమ్మకు... జీవితానికి అందమైన సమయం ఉంది. అది నిన్ను నా ప్రపంచంలోకి తీసుకొచ్చింది. నా జీవితంలోకి వచ్చి నందుకు, సరైన సమయంలో నాపై విశ్వాసం ఉంచినందుకు, పాజిటివిటీ, అశేష చిరు నవ్వులతో నింపినందుకు థ్యాంక్స్. నీ మోముపై కూడా చిరు నవ్వులను ఎప్పటికీ వాడిపోనీయను. మనం కలిసి జీవించే క్షణం కోసం ఎంతో వేచి చూస్తున్నా. -ప్రేమతో నీ శ్రీని"అని పేర్కొన్నారు. అభిమానుల ప్రేమ, సహకారమే తన ప్రపంచమని హార్ట్ సింబల్ జోడించారు.

ఆదివారం జరిగిన వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్త తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. శ్రీనివాసు కాబోయే భార్య పేరు కావ్య. హైదరాబాద్‌కు చెందిన ఆమెకు సినీ రంగంతో సంబంధం లేదు. ప్రముఖ న్యాయవాది కుమార్తె కొన్నాళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడైన సాయి.. వరుస చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్నారు.

# ఎన్టీఆర్ మాటలపై అనసూయ పోస్ట్..

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ఇటీవల బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో మహిళల గౌరవం గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. మహిళలను గౌరవించడం ప్రతి మనిషి బాధ్యత అని, ఆ భావన మనిషికి పుట్టుకతోనే రావాలని ఆయన అన్నారు. ఎన్టీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు అభిమానులు, నెటిజన్లలో మంచి స్పందన తెచ్చుకున్నాయి. బెంగళూరులో జరిగిన ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆ కార్యక్రమం తర్వాత అక్కడి సిబ్బంది, డాక్టర్లతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం గురించి ఒక డాక్టర్ ప్రశ్న అడిగారు. సమాజంలో మహిళలను ఎలా గౌరవించాలి అనే ప్రశ్నకు ఎన్టీఆర్ తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు.ఎన్టీఆర్ మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవం మనిషికి చిన్నప్పటి నుంచే ఉండాలి అని చెప్పారు. ఇంట్లో పిల్లలకు సరైన విలువలు నేర్పితేనే సమాజం మారు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన ఇద్దరు కుమారులను కూడా మహిళలను గౌరవించేలా పెంచుతానని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలకు మంచి విలువలు నేర్పాలని సూచించారు. ఎన్టీఆర్ చేసిన ఈవ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైర ల్ అయ్యాయి.ఆయన మాటలు చాలామందికి ప్రేరణగా ఉన్నాయని నెటిజన్లు కామె ంట్లు చేస్తున్నారు.సమాజంలో మహిళల గౌరవం,భద్రత వంటి అంశాలు ఇప్పుడు ఎక్కువగా చర్చకు వస్తున్న సమయంలో ఎన్టీఆర్ చెప్పిన మాటలు ప్రత్యేకంగా కనిపిం చాయి. ఈవిషయంపై యాంకర్, నటి అనసూయ భరద్వాజ్ కూడా స్పందించారు. ఎన్టీఆర్ మాట్లాడిన వీడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ ఆమెఒక పోస్ట్ పెట్టారు. మహిళల గురించి ఒక ప్రముఖ స్టార్ ఇలా మాట్లాడటం తనకు చాలాఆనందంగా ఉందని ఆమె చెప్పారు.అనసూయ తనపోస్ట్‌లో ఎన్టీఆర్ మాటలను అభినందించారు. పెద్ద స్టార్‌హీరోలు కూడా మహిళల గౌరవం గురించి మాట్లాడటం చాలా మంచి విషయమన్నారు.





# 'మిరాకిల్' నా కెరీర్ బెస్ట్ ఫిల్మ్ అవుతుంది - హెబ్బా పటేల్

హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం 'మిరాకిల్' ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో రణధీర్ బీసు హీరోగా నటిస్తుండగా సీనియర్ నటులు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హైదరాబాద్ సమీపంలోని కొండమడుగు గ్రామంలో మూడో షెడ్యూల్ పూర్తయిన సందర్భంగా చిత్రబృందం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ మాట్లాడుతూ 'మిరాకిల్' తన కెరీర్‌లో బెస్ట్ మూవీగా నిలుస్తుందని పేర్కొన్నారు. తన కెరీర్‌లో ఇప్పటికే 'కుమారి 21ఎఫ్', 'ఈడో రకం-ఆడో రకం', 'ఓదెల రైల్వే స్టేషన్' వంటి విజయవంతమైన చిత్రాలు ఉన్నప్పటికీ.... 'మిరాకిల్' తన కెరీర్‌లో మోస్ట్ మెమరబుల్ మూవీగా నిలుస్తుందన్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ కథను ఎంతో కొత్తగా రూపొందించారని కొనియాడారు. ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతి అందిస్తుందని పేర్కొన్నారు. సీనియర్ హీరో శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ మంచి కథలతో వచ్చే సినిమాలను ఆదరిస్తారని చెప్పారు. 'మిరాకిల్' కూడా అలాంటి మంచి కథతో రూపొందుతోందన్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల భవిష్యత్తులో గొప్ప దర్శకుడిగా ఎదుగుతారన్న నమ్మకం ఉందని తెలిపారు. ఈ సినిమాలో భాగం కావడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా సీనియర్ నటులు శ్రీరామ్,సురేష్,హీరోయిన్ హెబ్బా పటేల్ ఎంతో సహకరించారని తెలిపారు. భారతీయ తెరపై ఇప్పటివరకు రాని వినూత్న కథ, కథనాలతో ఈ సినిమా తెరకెక్కుతోందని చెప్పారు. హీరో రణధీర్ బీసు, విలన్‌గా నటిస్తున్న నరేష్ నాయుడు ఈ చిత్రంతో మంచి గుర్తింపు పొందుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సినిమా విజువల్‌గా అద్భుతంగా కనిపించడానికి సినిమాటోగ్రాఫర్ సురేందర్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నార న్నారు. ముఖ్యంగా కొండమడుగు గ్రామ ప్రజలు తమ చిత్ర బృందంపై చూపిన ప్రేమాభిమానాలను జీవితాంతం మర్చిపోలేమని చెప్పారు. సినిమా విజయవంతమైన తర్వాత ఇక్కడే సక్సెస్‌మీట్ నిర్వహిస్తామని కూడా ప్రభాస్ నిమ్మల ప్రకటించారు.'మిరాకిల్' షూటింగ్ దాదాపు 90శాతం పూర్తయ్యిందని, త్వరలో చివరి షెడ్యూల్ ప్రారంభిస్తామని చిత్ర బృందం వెల్లడించింది.

# 'బేబీ' జంట కొత్త మూవీ..

## ఫస్ట్ సింగిల్ విన్నారా?



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంచారమే అంటూ సాగుతున్న ఆ పాట మంచి రెస్పాన్స్ అందుకుంటూ... సూపర్ మెలోడీగా మెప్పిస్తోంది. సినిమా కథలోని మెయిన్ రోల్స్ ఎమోషనల్ జర్నీని సాంగ్ క్లియర్‌గా చూపిస్తోంది. ఈ పాటకు ప్రముఖ కవి, రైటర్ గోరటి వెంకన్న లిరిక్స్ అందించగా.. అచ్చ తెలుగు పదాలు, హృదయాన్ని తాకే భావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియన్ కల్చర్, ఫారిన్ లైఫ్ స్టైల్ మధ్య ఉండే తేడాలను సింపుల్‌గా వ్యక్తపరుస్తూ సంచారమే పాట సాగుతుంది. సినిమా స్టోరీకి అనుగుణంగా, యూత్ మనసు ల్లోని ఫీలింగ్స్ వ్యక్తపరిచేలా సాంగ్‌ను రూపొందించినట్టు చిత్ర బృందం తెలిపింది.

సంచారమే పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ బాణీలు కట్టారు. ఆయన కంపోజిషన్ సాంగ్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఫారిన్ బ్యాక్ డ్రాప్‌తో షూట్ చేసిన ఆ సాంగ్‌లో లండన్‌లోని ఫేమస్ స్పాట్స్ చూపించారు మేకర్స్. అక్కడి నేచర్ సీన్స్, సిటీ వాతావరణం మధ్య తెలుగు పాటను చిత్రీకరించిన విధానం ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఓవరాల్ గా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుని.. అనేక మంది ఫేవరెట్ లిస్ట్‌లోకి చేరిపోయిందని చెప్పాలి.

ఇక సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మరోసారి కలిసి నటిస్తున్నారు. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'బేబీ' సినిమా మంచి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రంతో ప్రేక్షకుల మనసుల్లో నిలిచిన జంట మళ్లీ కలిసి నటించడంతో కొత్త సినిమాపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు సాంగ్‌లో వారి మధ్య కనిపించే ఎమోషనల్ మూమెంట్స్, కెమిస్ట్రీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకుంటున్నాయి. ఎపిక్-ఫస్ట్ సెమిస్టర్ మూవీతో ఆదిత్య హాసన్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు.

భర్త మహాశయులకు విజ్ఞప్తి

# త్వరలో ఓటీటీలో...

మాస్ మహారాజ్ రవితేజ నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాను మార్చి 13నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్టు జీ5 అధికారికంగా ప్రకటించింది. రవితేజ హీరోగా, కిషోర్ తిరుమల దర్శకత్వంలో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మించారు. రవితేజ కామెడీ టైమింగ్, ఇద్దరు హీరోయిన్లతో ఆయన చేసే రొమాంటిక్ సీన్స్ ఓటీటీ ఆడియన్స్‌ను అలరిస్తాయని అంతా భావిస్తున్నారు. థియేటర్లలో ఓ మోస్తరు రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో ఏ మేర అలరిస్తుందనేది చూడాలి. ఒకవేళ ఈ సినిమా ఓటీటీలో మంచి రెస్పాన్స్ అందుకుంటే... ఫ్యూచర్‌లో సినిమాల థియేటర్-ఓటీటీ విండోపై జరుగుతున్న చర్చలకు ఇదొక కొత్త మార్గాన్ని చూపే అవకాశముంది.

